DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 221 రిజిస్టర్ హెచ్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

6—7—1958 హైదరాబాదు ఆదివారం సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 6 పేజీలు 10 నయాపైసలు

102219

స్వాతంత్ర్య దినోత్సవ మరణాలు

న్యూయార్క్, జులై 5

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జులై 4వ తేదీలోగా 40 గంటలలో 248 మంది ప్రమాదాల కారణంగా మరణించారు. గురువారం రాత్రి నుండి శనివారం ఉదయంలోగా 153 మంది కారుప్రమాదాల వల్లను 63 నీటి ప్రమాదాల వల్లను 33 ఇతర ప్రమాదాల వల్లను మరణించారు.

ఈ వారాంతంలోగా అనగా నేటివరకు మరో 410 మంది మరణించి ఉంటారని యు.ఎన్. నేషనల్ సేఫ్టీకమిటీ ప్రకటించినది.

కుష్ఠు & బొల్లి

సకల సవామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ మా చికిత్స అత్యద్భుత కుష్ఠురోగ నివారిణి. ధనికులకు, పేదలకు, మధ్య రీతగతి వారికి అదుబాటులో వుండేటట్లు తయారుచేయబడినవి.

రెడ్డి అండ్ కో,
(రిజిస్టర్డు) స్థాపితం: 1920.
బ్రాంచి ఆఫీసు:- 35560, కింగ్స్‌వే, సికింద్రాబాదు.
H. O. గోపాలపురం (వయా) తణుకు తూ. గోదావరి(జిల్లా)

తాత్కాలిక సహాయంగా కరువుభత్యంలో రు.12 హెచ్చింపు

కోరుతూ రాష్ట్ర పేకమిటీకి ఎన్.జి.ఓ.ల సంఘమెమోరాండం

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు కరువుభత్యంలో తేడాలుండరాదని అభ్యర్థన

హైదరాబాదు, జులై 5

రాష్ట్రానాన్‌గజిటెడ్ ఉద్యోగులందరికి నెలసరి కరువు భత్యంలో రు. 12 తాత్కాలిక హెచ్చింపుద్వారా తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పరచిన పేకమిటికి ఎన్. జి. ఓ.ల సంఘం ఒక మెమొరాండాన్ని సమర్పించినది.

ఈ హెచ్చింపు పేకమిటీ తుది సిఫారసులు చేసే వరకు తాత్కాలిక సహాయంగా కోరబడినది.

రెండవ ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాలకు భంగం కలుగకుండా ప్రభుత్వోద్యోగుల వేతనాల హెచ్చింపును గూర్చి పరిశీలించుటకు రాష్ట్ర ప్రభుత్వం పేకమిటీని ఏర్పరచిన సంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు. ఈ కమిటీ తొలిసమావేశం నేడు జరిగినది.

ఆర్థిక మంత్రి కె. బ్రహ్మానందరెడ్డి ఈ కమిటీ అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ. ల సంఘం పేకమిటీ సిఫారసుల చేసేవరకు కనీసం ఒక అరు మాసాలయినా పట్టగలదని వీరిని ప్రభుత్వం పరిశీలించి నిర్ణయాలు తీసుకొనేందుకు ఇంకా మరికొంతకాలం అవసరం కావున ఈ తాత్కాలిక సహాయం అవసరమని భావిస్తున్నది. ప్రభుత్వం పేకమిటీని వేసి ఇప్పటికే రెండునెలల్లు గడిచాయి.

ఎన్. జి. ఓ. ల సంఘం పేకమిటికి వేతనాల వ్యవస్థనుగూర్చి సవివరంగా రెండు రోజుల్లో మరొక మెమొరాండాన్ని సమర్పించనున్నది. రోజురోజుకూ జీవనవ్యయం పెరుగుచున్నందున కొద్దివేతనంగల ఉద్యోగులకష్టాలు పెరుగుచున్నవని కావున ఈ తాత్కాలిక సహాయం అవసరమని కోరుచున్నది ఈసంఘం.

ఒకేచోట ఒకే పరిస్థితుల్లో పని చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యాలలో వ్యత్యాసం ఉండాల్సిన అగత్యంలేదని అతను కేంద్రప్రభుత్వ ఉద్యోగి అయినా లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయినా జీవనవ్యయం ప్రధానమని అభిప్రాయపడినారు ఈసంఘ ప్రతినిధి ఒకరు.

.....

రాష్ట్రవిధాన పరిషత్తుకు ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి ఎన్నుకోబడిన శ్రీ కాళోజి నారాయణరావు సన్మానార్థం 6వ తేదీ ఆదివారం సాయింత్రం 6 గంటలకు శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషా నిలయంలో యువరచయితల సంఘం ఆధ్వర్యాన సభ ఏర్పాటు చేయబడింది

కృశ్చేవ్ లేఖాంశం

వాషింగ్‌టన్‌లో త్వరలో చర్చలు

లండన్, జులై 5

మెరుపు దాడులను నిరోధించే విషయమై నిపుణుల చర్చలను వాషింగ్‌టన్‌లో త్వరలోనే జరుపడానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు తదితర ప్రభుత్వాలు సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నది

ఈ నిపుణుల చర్చలు జరగాలని రష్యాప్రధాని నికిటాక్రుశ్చేవ్ పంపిన లేఖను ఈలోగా ఈప్రభుత్వాలుజాగ్రత్తగా పరిశీలిస్తాయట.

అసలి సూచనను 1957 లో రష్యాకు అందజేసిన నిరాయుధీకరణ పథకములో అంశంగా బ్రిటన్ కావించి ఉన్నదట. అందువలన యీసూచనకు బ్రిటన్ అనుకూలంగానేఉన్నట్లు తెలుస్తునది.

పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ కోనాడ్డు అడినోవర్ కూడా కృశ్చేవ్ లేఖలోని సూచనను ఆమోదించాడు. ఈసూచన అమలులోకివచ్చినట్లయితే నిరాయుధీకరణకు దారి సుగమమవుతుందనీ రష్యా నిరాయుధీకరణపాఠంభించిన వెంటనే తాము అనుసరిస్తామనీ అడినోవర్ తెలిపాడు.

ట్రూమ్యుమిషను ఎగ్జిక్యూటివు ఉద్యోగాలు

ఎంచుకోబడిన వారి పేర్లప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5

"ఆల్ ఇండియా రేడియోకో ట్రూమ్యుమిషను ఎగ్జిక్యూటివు ఉద్యోగాలకు వెయిటింగు లిస్టులో పేర్లను చేర్చే నిమిత్తం జరుపబడిన పోటీలో అత్యధికమైన మార్కులు వచ్చిన అభ్యర్థుల పేర్లు ప్రకటించబడ్డాయి."

సాధారణ జాబితాలో 84 మంది అభ్యర్థుల పేర్లు, షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు తెగలవారి జాబితాలో 11 మంది పేర్లు వున్నాయి. మొత్తం 2023 దరఖాస్తులువచ్చాయి. అందులో 55 మందిని ఇంటర్వ్యూ చేశారు.

వెయిటింగు లిస్టులోని అభ్యర్థుల అర్హతాక్రమాన్నిబట్టి. ఖాళీలువచ్చినప్పుడు ఉద్యోగాలు యివ్వబడతాయి. మొదట్లోసాధారణ జాబితా నుంచి 25 మందికి, రెండవ జాబితా నుంచి 6 గురికి ఉద్యోగాలు యివ్వబడతాయి. ఖాళీల మొత్తం సంఖ్య యిప్పుడు చెప్పడానికి సాధ్యం కాదు. వచ్చే కొలది నెలలో కొన్ని ఖాళీలు ఏర్పడగలవు. వెయిటింగు లిస్టులోని అభ్యర్థులందరికీ ఉద్యోగాలు వచ్చి యింకా ఖాళీలు వున్నట్లయితే రెండవ వెయిటింగు లిస్టు జారీ చేయబడుతుంది.

ఎన్నిక అయిన అభ్యర్థులలో యీ క్రింది వారున్నారు శ్రీ యస్.కృష్ణమూర్తి, కుమారి కె.ఎస్. నరసమ్మ, శ్రీమతి యద్ద. వి. వసంతకుమారి, కుమారి యస్.జి. విమల, కుమారి యల్. భాగ్యలక్ష్మి, శ్రీ యం. నారాయణమూర్తి, శ్రీ యం. కృష్ణమూర్తి, శ్రీ తెనుమల్లి రామిరెడ్డి, శ్రీ గొల్లపల్లి జాన్, శ్రీ తుమ్మల రామచంద్రారెడ్డి.

లఘుపరిశ్రమలలో ఉత్పత్తి అయే వస్తువులు

ఎగుమతికి కృషి

న్యూఢిల్లీ, జూలై 5

ఇండియాలోలఘుపరిశ్రమదారులు ఉత్పత్తిచేసే సరుకును విదేశవిపణులలో విక్రయం చెయ్యడానికి జరుగుతున్న కృషి క్రమంగా ఫలప్రదంఅవుతున్నది.

పాదరక్షలు, ఉన్నితోను పత్తితోను తయారు చేసిన మేజోళ్ళు, క్రీడాసామగ్రి, కొబ్బరి పీచువస్తువులు, ఇనుప సామాను, ఇంజనీరింగు సామాను మొదలయినవస్తువులకు విదేశాలనుండి ఆర్డర్లు తెప్పించడానికి జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషను కృషి చేస్తున్నది.

2.5 లక్షల జతల పాదరక్షలకు రష్యా ఇటీవల ఆర్డర్లుయివ్వగా, చిన్న ఉత్పత్తిదారులచేత వాటిని తయారు చేయించి, కార్పొరేషను రష్యాకు వాటిని సరఫరా చేసింది. ఇవికాక 65,000 జతల స్త్రీల పాదరక్షలకు కూడా రష్యా మరోఆర్డరు యిచ్చింది. ఈ ఆర్డరు త్వరలోనే నిర్వహించబడుతుంది పోతొడుకూడా 54,000 జతల పాదరక్షలకుఆర్డరుయిచ్చింది. స్వీడెన్, కెనడా, సైప్రస్‌నుంచి మేజోళ్ళు మొదలైన అల్పిక వస్తువులకు ఆర్డర్లు రావచ్చునని భావించబడుతున్నది. ఒకతూర్పు యూరోపియ దేశం టెన్నిస్ రాకెట్లకు ఆర్డరు యివ్వవచ్చునని తెలుస్తున్నది. భారతీయ క్రీడా వస్తువులను అమెరికాలోవిక్రయించడానికికార్పొరేషన్ కృషి చేస్తున్నది. ఈ ఎగుమతి ఉద్యమంవల్ల విదేశద్రవ్యం సమకూరడమే కాక, దేశంలో చిన్నపరిశ్రమల ద్వారా అనేక మందికి జీవనోపాధి లభించగలదు.

కొలాంబోపూర్, జూలై 5

మలయాలో భారతీయ హైకమిషనరుగా నియమితులైన శ్రీ ఎస్. కె. బెర్జీ జూన్ 30న తమ అధికారపత్రాలను సమర్పించారు.

హైదరాబాదు మున్సిపల్ కాంగ్రెసు పార్టీ అధికారాలు పి. సి. సి. అధ్యక్షుని స్వాయత్తం

శ్రీ పి. రంగారెడ్డికి 38 మంది కాంగ్రెసు కార్పొరేటర్ల రాజీనామా సమర్పణ

హైదరాబాద్, జూలై 5

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెసుపార్టీ అధికారాలన్నింటినీ ఆంధ్రప్రదేశ్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి స్వాయత్తం చేసుకున్నారు. కార్పొరేషన్ పార్టీ వ్యవహారాలను ఇక ఆయనే నడిపించుతారు.

గత రాత్రి సమావేశంలోఅందరూ రాజీనామాలు సమర్పించినప్పటికీ వారు చూపిన పశ్చాత్తాప ధోరణి దృష్ట్యా తీవ్రచర్య ఏదీ తైకొనబడదనే అభిప్రాయం వెల్లడించబడుతున్నది.

హైదరాబాద్ ప్రజలు, కార్పొరేషన్‌లో కాంగ్రెసుపార్టీ శ్రేయస్సు దృష్ట్యా కొంతకాలంపాటు తాను పార్టీకి మార్గదర్శకత్వం వహించే బాధ్యతను స్వీకరించానని శ్రీ పి. రంగారెడ్డి పత్రికల వారితో అన్నారు. (యు-పి-ఐ)

గతరాత్రి కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ అత్యవసర సమావేశములో సభ్యులు అధికారాలన్నింటినీ పి.సి.సి. అధ్యక్షుని పరంచేస్తూ నిర్ణయించారు.

66 గురు సభ్యులుగల కార్పొరేషన్‌లో 43 గురు కాంగ్రెసు వారున్నప్పటికీ గతవారంలో జరిగిన స్థాయి సంఘ ఎన్నికల్లో అర్గురు కాంగ్రెసు అభ్యర్థులలో 5 గురు ఓడిపోయిన పరిస్థితులవల్ల యీ నిర్ణయం గైకొనబడింది.

గతరాత్రి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి 38 మంది కాంగ్రెసు సభ్యులు హాజరయ్యారు. పరిస్థితినిబట్టి అవసరమైనచర్య తీసుకోడానికి అనుగుణంగా అధికారమంతా పి-సి-సి అధ్యక్షునికి అప్పగిస్తూ వారంతా రాజీనామా లిచ్చారు.

శ్రీ పి. రంగారెడ్డి గత రాత్రి సమావేశంలో ప్రసంగిస్తూ స్థాయీ సంఘం ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులు ఓడడంవల్ల తమకుగాని కాంగ్రెస్ పార్టీకిగాని ఘనత కాదనీ తమ సభ్యులపైన కంట్రోలు ఉంచలేని పార్టీమీద నమ్మకం ఎవరూ ఉంచరనీ ఏ దైనా సత్ఫలితాల్ని సాధించాలంటే సభ్యులంతా క్రమశిక్షణతో వ్యవహరించడం అత్యవసర విషయమని ఎల్లరూ గమనించాలనీ హెచ్చరించారు

త్రిపాఠి, గోవిందరెడ్డి గారల క్రమశిక్షణపై చర్య

సోషలిస్టుపార్టీ నేషనల్ కమిటీ ధ్రువీకరణ

హైదరాబాద్, జూలై 5

ఉత్తర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రామ్‌నారాయణ త్రిపాఠి ముల్కా గోవింద రెడ్డి గారలపై క్రమశిక్షణ చర్య తీసికొనుటకు కంట్రోల్ కమిషన్ తీసుకొన్న నిర్ణయాన్ని సోషలిస్టు పార్టీ నేషనల్ కమిటీ ధ్రువపరచినది

సోషలిస్టు పార్టీ చైర్‌మెన్ మధులిమాయె జాతీయ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు

ఈ కమిటీ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో మాటాడుతూ త్రిపాఠి డిప్యూటీ స్పీకర్ పదవినుండి గోవింద రెడ్డి రాజ్యసభ సభ్యత్వంనుండి ఈనెల 10 వ తేదీలోగా రాజీనామా ఇవ్వకపోయినచో వారు పార్టీ నుండి తొలగింపబడగలరని సూచించారు.

భారతదేశంలో సోషలిస్టు విప్లవ సాధనకు సోషలిస్టుపార్టీ క్రమబద్ధమైన సాధనగా పని చేయ కంకణం కట్టుకొన్నదని వాక్‌స్వాతంత్ర్యం మరియు కార్యాచరణ యొక్క ప్రజాస్వామిక సూత్రాలలో విశ్వాసాన్ని కలిగి ఉన్నదని ఇట్టి స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకొన్నందున పార్టీ యొక్క ఏ సభ్యునిపై ఎట్టిచర్యా తీసుకొనబడదని ఈతను వివరించారు.

నేషనల్ కమిటీ బాలేశ్వరదయాలును పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్‌మెన్‌గా నియమించినది. ఇంకా హనుమదేవ సింగ్, ఓమ్‌ప్రకాశ్ దీపక్, జాయింట్ సెక్రెటరీలుగాను, సాంబమూర్తి కోశాధికారిగాను నియమింపబడినారు.

పరకట్నంగా 5 టన్నుల సిమెంటు!

ముజఫర్‌పూర్, జులై 5

ఒక వరునికుటుంబం ఇక్కడ వరదక్షిణగా పిల్లకట్లి దండ్రుల నుండి విచిత్రమైన వరకటాన్ని కోరినది. అది ఏమనగా 40 సంచుల గోధుమ అయిదు టన్నుల సిమెంటు కాబోయే పెండ్లికొడుకు ముజఫర్‌పూర్ సమీపంలో ఒకఇల్లుకట్టుకొంటున్నాడని ఆ అవసరంగా ఈకట్నం కోరబడినదని తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయాలు అలవికానివి కారాదు

శ్రీ చింతామణి దేశముఖ్ అభిప్రాయం

అనంతపురం, జూలై 5

విశ్వవిద్యాలయాలు అలవికాని విశాల వ్యవస్థలుగా నిర్వహింపబడడం కన్న పరిమిత సంఖ్యగల విద్యార్థులతో పరిమిత వైశాల్యంతో వ్యవహరించడం చాలామంచిదని తాను అభిప్రాయపడుతున్నట్లు మొన్న రాత్రి యిక్కడ ప్రసంగిస్తూ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడు శ్రీ చింతామణి దేశముఖ్ అన్నారు.

2500 మంది విద్యార్థులు ఒకొక్క విశ్వవిద్యాలయానికి ఉంటే చాలునంటూ ఆయన భారత దేశంలో 5 వేలమంది విద్యార్థులుండే వసతి విశ్వవిద్యాలయాలు ఉండవచ్చుననీ దేశానికి యీ పద్ధతిని 200 వసతి విశ్వవిద్యాలయాలవసరమౌతాయనీ ఒక్కొక్క దానికై 5 లక్షల చొప్పున ఖర్చు అవుతుందనీ వివరించారు.

విద్యావ్యవస్థల నిర్వహణనుగురించి పరిశీలించడానికై పర్యటిస్తూ శ్రీ దేశముఖ్ యిక్కడికి వచ్చారు. స్థానిక ఆర్టు కళాశాలలో జరిగిన యీ సభకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహించారు.

కేంద్రసంఘ సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మరో సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా పంచాయత్ సమితులు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని నమ్మకంకు తన కలిగేవరకు సంఘసంక్షేమ, ప్రాజెక్టు అమలు పథకాలను వాటికి అప్పగించడం తనకిష్టంలేదని స్పష్టం చేశారు. మహిళలు బాలురకు సహాయకంగా చేతిపనుల ఉత్పత్తి కేంద్రాల నిర్వహణకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 లక్షలు కేటాయించినట్లు మె పేర్కొన్నారు.

ప్యారిస్, జులై 5

ఫ్రెంచిప్రధాని చార్లెస్ డిగాలీతో చర్చలు జరిపేందుకు నిన్న అమెరికా స్టేటు సెక్రెటరీ డల్లెస్ ప్యారిస్ వచ్చాడు. డిగాలీ తన మూడురోజుల అల్జీరియా పర్యటన ముగించుకొని నిన్ననే ప్యారిస్ చేరాడు.

మూడు బిల్లులకు రాష్ట్రశాసన సభ ఆమోదం

విచక్షణా రహితంగా ఆంధ్ర చట్టాలన్నీ తెలంగాణాకు విస్తరింపబడు చున్నవని పి. సుందరయ్య విమర్శ

హైదరాబాద్, జులై 5

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు మద్రాస్ రెవిన్యూ సమన్సెస్ (ఆంధ్రప్రదేశ్ విస్తరణ మరియు సవరణ) బిల్లు, మద్రాసు సర్వే మరియు సరిహద్దులు (ఆంధ్రప్రదేశ్ విస్తరణ మరియు సవరణ) బిల్లు, ఆంధ్రప్రదేశ్ చట్టముల విస్తరణ బిల్లును ఆమోదించినది. వీని నన్నిటిని రెవిన్యూ మంత్రి శ్రీకళా వెంకటరావు ప్రతిపాదించాడు.

రెవిన్యూ సమన్సెస్ బిల్లు మద్రాస్ చట్టపు నిబంధనల తెలంగాణా ప్రాంతమునకు వర్తింప చేస్తున్నది. ఇందు హైద్రాబాదు చట్టములోని కొన్ని అంశములు గైకొనబడినవి. సర్వే మరియు సరిహద్దుల బిల్లు ఆంధ్ర చట్టమును తెలంగాణాకు వర్తింప చేస్తున్నది.

స్వల్ప చర్చ అనంతరం ఈ బిల్లులు రెండూ సభచే ఆమోదింపబడినవి. ఆంధ్రప్రదేశ్ చట్టముల విస్తరణబిల్లుపై సభ చర్చ ప్రారంభించినప్పుడు ఇందలి ఏడు చట్టములలో రెండు భూమి అభివృద్ధి ఋణముల చట్టము వ్యవసాయదారుల ఋణముల చట్టము రెండూ పెడ్యూలు అంశములు కావున ఇవి తెలంగాణా ప్రాంతీయ కమిటీ ముందు పరిశీలనకు ఉంచాలని పి. నరసింగరావు సోషలిస్టు వాదించారు. ప్రతిపక్ష నాయకుడు పి. సుందరయ్య స్వతంత్ర సభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్య ఈతనని వాదనతో అంగీకరించారు కళా వెంకటరావు రెవెన్యూ మంత్రి వీనిని ప్రాంతీయ కమిటీకి నివేదించాల్సిన అవసరం లేదన్నారు. స్పీకర్ కాళేశ్వరరావు గూడా రెవెన్యూ మంత్రి అభిప్రాయంతో ఏకీభవించారు.

ప్రభుత్వం అన్ని ఆంధ్ర చట్టాలు తెలంగాణాపై రుద్దుతుండటం పట్ల పి. సుందరయ్య విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణాలో పలు చట్టాలు ఆంధ్రలోఅమలులో ఉన్నావానికన్నా అభ్యుదయకరంగా ఉన్నా అక్కడి చట్టాల ఇక్కడ అమలుపరచడంలో అర్థంలేదన్నారు. చట్టాల ఏకీకరణకై శాసనసభ ఒక కమిటీని ఏర్పాటు చేసి దానిచే చట్టాల పరిశీలింపించ చేయడం తగునన్నారు.

గూడ్సుబండి పట్టాలు తప్పుట

కారేపల్లి జంక్షన్‌వద్ద

కొత్తగూడెం, జులై 5

కారేపల్లి జంక్షన్‌వద్ద గూడ్సుబండి ఇంజను మరియు ఏడు వాగెన్లు పట్టాలు తప్పుటవల్ల దేవ్ మరియు భద్రాచలంరోడ్డు, డోర్నకల్ మరియు సింగరేణి కాలరీస్ మధ్య రైళ్ళ రాకపోకలకు అవరోధం ఏర్పడినది. కొత్తగూడెంలో ఈ కారణాన దాదాపు 500 ప్రయాణీకులు ఆగిపోయినారు.

చైనాభాషాధ్యయనానికి విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, జులై 5

చైనాలో చైనా భాషను అధ్యయనం చేసే నిమిత్తం చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వం భారత జాతీయులకు 5 విద్యార్థి వేతనాలనుయిస్తారని తెలియపరచినట్లు కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఈ వాళ ప్రకటించింది. ఆ ప్రకటనలో యింకా ఇలా ఉంది:— "అభ్యర్థులు పట్టభద్రులై ఉండాలి. ఇతః పూర్వమే చైనా భాషాజ్ఞానం గలవారికి ప్రాధాన్యం యివ్వబడుతుంది. విశ్వవిద్యాలయాలుగానికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగాని ప్రతిపాదించే అభ్యర్థులు మాత్రమే ఈ విద్యార్థి వేతనాలకుఅర్హులుగాపరిగణించబడతారు. ఇండియాకు తిరిగివచ్చిన తరువాత అభ్యర్థులు కనీసం 3 ఏళ్లపాటు తమ పేర్లను ప్రతిపాదించిన విశ్వవిద్యాలయాలలోగాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలక్రిందగాని పనిచేయడానికి సంసిద్ధులైఉండాలి. 1959జులై 31వ తేదీనాటికి అభ్యర్థుల వయస్సు 35 ఏళ్ళకు మించకూడదు.

ఎంచుకోబడిన అభ్యర్థులకు నెలకు 200 రూపాయలు భత్యం యివ్వబడుతుంది- విద్యాబోధన, వసతి వైద్య సౌకర్యాలు ఉచితం. ఇవిగాక పుస్తకాలకు, విజ్ఞాన పర్యటనలకు గాను అభ్యర్థులకు ఏడాదికి 400 రూపాయలు యివ్వబడుతుంది- దుస్తుల నిమిత్తం 500 రూపాయలు అలవెన్సు ఇవ్వబడుతుంది- ప్రయాణ ఖర్చులను ఇండియా ప్రభుత్వం భరిస్తుంది-

అభ్యర్థి చైనాలో 2 ఏళ్ళపాటు విద్యాభ్యాసం చేయవలసి ఉంటుంది.

దరఖాస్తు ఫారాలకు ఇతర వివరాలకు విద్యామంత్రిత్వ శాఖ విద్యార్థి వేతనాల విభాగం (సెక్షన్ ఎన్-9) ఇండియా ప్రభుత్వం, న్యూఢిల్లీ అనే చిరునామాకు వ్రాయాలి. దరఖాస్తు ఫారాలు విద్యామంత్రిత్వ శాఖకు జూలై 31వ తేదీలోగా అందాలి.

ప్రభుత్వోద్యోగులకు విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, జులై 5

ప్రభుత్వోద్యోగులకు అందులో ముఖ్యంగా స్త్రీ అభ్యర్థులకు తమ నివాసాలనుంచి 5మైళ్ళలోగా విద్యా సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ ఉద్యోగుల బృందం సిఫారసు చేసింది.

ఢిల్లీ పాలిటెక్నికులోను, తదితర సాంకేతిక విద్యా సంస్థలలోను ప్రభుత్వోద్యోగుల పిల్లలకు సీట్లను ప్రత్యేకించడానికి కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖను కోరాలనీ, పార్లమెంటు కార్యదర్శికాలయం ఉద్యోగులకు న్యాయశాస్త్ర పరవానికి సౌకర్యాలను కల్పించాలన్న కోర్కెను ఢిల్లీ విశ్వవిద్యాలయం అంగీకరిస్తే ఆ ప్రయోజనం ప్రభుత్వోద్యోగులకు కూడా లభించగలదనీ ఈ బృందం పేర్కొన్నది.

ప్రభుత్వోద్యోగులలోను రెండవ, మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగుల విద్య, ఆరోగ్యం సెలవులు వసతి సౌకర్యాల కల్పనకు కేంద్ర మంత్రిత్వ శాఖలలో సంక్షేమ ఉద్యోగులు నియమింపబడ్డారు.

కొడుకును చంపిన తండ్రి

బొంబాయి, జులై 5

84 సంవత్సరాల కొడుకును చంపినందుకు సాల్వాడోర్ డిసోజాఅనుఅతను బొంబాయి పోలీసులచే అరెస్టుచేయబడినాడు. ఈతను కొడుకు భార్యతో ఎప్పుడూ జగడమాడేవాడని నిన్నఉదయం కొడుకు కోడలు జగడమాడుకొనుచుండగా తండ్రి కత్తితో కొడుకును పొడిచాడని చెప్పబడుచున్నది.

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్

హైదరాబాద్, జులై 5

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ కమిటీ ప్రథమసమావేశం స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన జరిగి 25 వేలు ప్రథమ బహుమతి, 10 వేలు రెండో బహుమతి, 5 వేలు మూడో బహుమతిగా నిర్ణయింపబడినవి. వెయ్యి, 500, 100 రూపాయల బహుమతులు కూడా ఉంటాయి.

రాఫిల్ టికెట్లుఅమ్మి నగదుచెల్లించే వారికి 16న్నర శాతం కమిషన్ ఇవ్వడానికి కూడా నిర్ణయించబడింది. (ఎ.ఎస్.ఎస్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు-దక్కన్.

రెవిన్యూబోర్డు- ఎక్సైజు- శాఖ

నె. ఆర్. నెం. 25578/ ఎక్స్/ 58/ ఇ 3 తే. జూలై 1, 1958

ప్రకటన

నాటుపద్ధతి ప్రకారం ఉత్పత్తిచేయబడిన రాష్ట్రసారాను రవాణా చేయుటకు టెండరు

వ. నెం.	జిల్లా పేరు	ప్రభుత్వ బట్టీలలో నాటుపద్ధతులపైన ఉత్పత్తియగు సారాను లైసెన్సుగల డిపోలకు చేరవేసి, అక్కడినుంచి, తెలంగాణా లోని జిల్లాలలో ఇవి ప్రక్కన పేర్కొనబడినవి. లోని లైసెన్సు గల సారా దుకాణాలకు అబ్కారీ సంవత్సర ఆరంభం నుంచి అంటే 1959 అక్టోబరు 1 నుంచి 1959 సెప్టెంబరు 30 వ తేదీ వరకు చేరవేయుటకు జిల్లాలవారీగా టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లను రెవిన్యూబోర్డులోని ఎక్సైజు కమిషనరుకు స్వయంగాగానీ లేక ఆటార్నీద్వారా గానీ 1958 జులై 18 వ తేదీ లోగా పంపవలెను. డిపోలకు చేరవేసే సారా, దూరాణాలకు అందచేసే సారాకు బల్క్ గానలను 1 కి కనీసం కమీషను తెలుపవలెను. టెండరు ఫారాలను, చేయవలసిన లాంఛనాలను పాటించిన తరువాత హైదరాబాదు-దక్కన్ రెవిన్యూ ఎక్సైజు శాఖలో నుంచి అంటే అబ్కారీ కమిషనరు కార్యాలయం నుంచి పొందవలెను.
1.	నిజామాబాదు	
2.	కరీంనగరు	
3.	ఆదిలాబాదు	
4.	మెదక్	
5.	మహబూబునగరు	
6.	నల్గొండ	
7.	వరంగల్లు	
8	ఖమ్మం	
9	హైదరాబాదు, నారాయణగూడలోని ప్రభుత్వ బట్టీల నుంచి నేరుగానే సారాను తెప్పించు హైదరాబాదు, సికింద్రాబాదు దుకాణాలు మినహా — సారా సరఫరా కంట్రాక్టులకొరకు గల టెండర్లకు సంబంధించిన షరతులలోని 4 వ పేరా ప్రకారము.	

టెండర్ల షరతులు, ఇతర వివరాలను హైదరాబాదు లోని అబ్కారీ కమిషనరు కార్యాలయం నుంచీ, జిల్లాల్లోని అబ్కారీ సూపరింటెండెంట్ల నుంచి పొందవచ్చును.

సం. అసిస్టెంటు సెక్రటరీ.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి

కర్పూరాష్టరి అత్యుత్తమ ఔషధములు.

అమృతవల్లి కషాయం

అనామియా, రక్తశుద్ధి, గడ్డలు కాలిన పుండ్లు, దురద మొదలగు అన్ని విధముల చర్మవ్యాధులకు దివ్యౌషధము. ప్రసూతి అయిన స్త్రీల బలహీనతను తగ్గించుటలో సాటిలేని ఔషధము.

ప్రసూతారిష్ట

పసిబిడ్డల తల్లులకు అద్భుత ఔషధము. తల్లి యొక్క ఆరోగ్యమును అభివృద్ధి పరచి పూర్ణారోగ్యము నిచ్చుటలో అద్వితీయమైన మందు. జీర్ణశక్తిని అభివృద్ధి పరచి పుష్టికరమైన పాలు కలుగునట్లు చేయును.

గ్రహణి, కక్కులతో కూడిన విరేచనములు అనారోగ్యమువల్ల కలుగు నీరసము మామూలు విరేచనములను వెంటనే నివారించు ఔషధము, ప్రతిగృహమున తప్పక ఉండవలసినది.

కస్తూరి కల్ప రసాయనము

గుండె జబ్బులకు అసమానమైన అద్భుత ఔషధము రక్తము లేకపోవుట, క్షీణించుట, గుండెబలహీనత, ఆగిపోవుట నాడి తగ్గిపోవుట మొదలగు వ్యాధులకు గ్యారంటీగా పనిచేసి వెంటనే నివారించును.

కవిరాజ్. ఎన్. ఎన్. సేన్ & కం.
ప్రయివేట్ లిమిటెడ్.
18 /1 మరియు 19. లోవర్ చిత్‌పూర్ రోడ్.
కలకత్తా-1.

హైద్రాబాద్ లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు
మెసర్స్: చారియర్స్:
6997, రాజా మొదలి వీధి, సికింద్రాబాద్.

పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు కాతాలు

శ్రీనగర్‌కు కూడా

చెక్కుల పద్ధతి అమలు

శ్రీనగర్, జులై 5

శ్రీనగర్ పోస్టాఫీసులో సేవింగ్సు బ్యాంకు కాతాలనుంచి చెక్కులద్వారా సొమ్మును తీసుకునే పద్ధతికి జమ్ము-కాశ్మీరు రాష్ట్ర ప్రధాని బక్షీ గులాం అహమ్మద్ యీ ఉదయం ప్రారంభోత్సవం జరిపారు.

పంచవర్ష ప్రణాళికలకు సొమ్మును సమకూర్చడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు సౌకర్యం ఒక ముఖ్యాంగమనీ, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో సొమ్ము దాచుకున్నవారికి ఆ సొమ్ము కష్టకాలంలో అక్కరకు రావడమేగాక, దేశాభివృద్ధి కార్యక్రమాలకు కూడా అది వినియోగపడుతుందనీ బక్షీ గులామ్ అహమ్మద్ చెక్కుల పద్ధతికి ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు. ఆ తరువాత ఆయనే స్వయంగా తన సేవింగ్సు బ్యాంకు కాతాకు తొలిచెక్కును సమర్పించి సొమ్ము తీసుకున్నారు.

అంతకుముందు జమ్ము-కాశ్మీరు రాష్ట్ర ప్రధానికి స్వాగతం చెబుతూ పంజాబు మండల తపాలాశాఖ రైరెక్టరు, శ్రీ టి.ఎస్. పరీఖ్ జమ్ము-కాశ్మీరు రాష్ట్రంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ తపాలా శాఖ సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

.....

ఒకరి కంటినుంచి మరొకరి కంటిలోకి కార్నియా మార్చే కొత్త పద్ధతి

శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 5

నేత్ర శుక్లపటలాన్ని (కార్నియా) 80 రోజులపాటు చెడిపోకుండా నిల్వ చేయడానికి పనికివచ్చే ఫ్రీజింగ్ పద్ధతి ఒకటి డ్యూక్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్లు కనిపెట్టారు. దీనితో ఈనాడు కార్నియా (శుక్లపటలం)ను ఒకకంటినుంచి మరొక కంటికి మార్చటంలోగల చిక్కు తొలిగిపోతుంది. యిప్పటివరకు ఇటువంటి సందర్భాలలో చచ్చిన మనిషి కంటి కార్నియా తీసి వెంటనే మరొకకంటిలో అమర్చగలిగితేనే అది పనిచేస్తుంది. డ్యూక్ విశ్వవిద్యాలయ డాక్టర్లు కార్నియాను 0 డిగ్రీకి 50 డిగ్రీలు తక్కువ శీతలములో నిల్వచేయగలిగినట్లు డాక్టర్ నికోలస్ జార్జియాడ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో చెప్పారు. చల్లబడుతున్నప్పుడు ఈ కార్నియా పగిలిపోకుండా కాపాడే గ్లైయిసిరాల్ అనే ద్రవములో దానిని ఉంచారు. ఈపద్ధతి బాగాపని చేసినట్లు లేబొరేటరిపరీక్షలు నిరూపించినవి.

జలాంతర్గామి విధ్వంసక క్షిపణి

జలాంతర్గాములను నిర్మూలించగల క్షిపణుల పరిశోధన నిర్మాణం జరగటానికి ఫిఫైయో రాష్ట్రములో ఆక్రాలోఉన్న గుడ్‌ఇయర్ కార్పొరేషన్‌కు 650 లక్షల డాలర్లకు కాంట్రాక్టు యిచ్చినట్టు అమెరికన్ నావీ ప్రకటించింది. ఈ కొత్తక్షిపణిని నీటి ఉపరితలం నుంచి గానీ, లోపలి నుంచి గానీ ప్రయోగించవచ్చును. దీనిని సబ్రాక్ నిస్టస్ అంటారు. చాలదూరాన ఉన్న జలాంతర్గామిని ఇది కనిపెడుతుంది. అది ఏ దిశగాపోయేదీ లెక్కగట్టగలుగుతుంది. దానివేగాన్ని తెల్సుకోగలుగుతుంది.

బల్లియా ప్రాంతంలో క్షామ పరిస్థితులు

విచారణ జరగాలని

అశోకమెహతా అభ్యర్థన

బల్లియా, జూలై 5

రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలలోగల క్షామ పరిస్థితులను గురించి నిష్పక్షపాతమైన విచారణ జరగాలని ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా నేడు అభ్యర్థించారు. అట్టి విచారణ జరగనిదే పరిస్థితి తేలదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో పర్యటిస్తున్న శ్రీ మెహతా యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ సమస్యా పరిష్కారానికి తాను పార్లమెంటు సభ్యుల అభిప్రాయాన్ని సమీకరించగలనన్నారు.

పి.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ గంగాచరణ్ సిన్హా, శ్రీ గెందాసింగ్ కూడ ప్రసంగించారు.

ఇంటర్వ్యూ నిరాకరణ

అక్కడి పరిస్థితి ఎలా ఉందో అధికార సమాచారాన్ని తెలుసుకొనగోరి శ్రీ అశోక మెహతా, ఎం. పి; శ్రీ గంగాచరణ్ సిన్హా, పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ ఎస్. జి. గోరె, ఎం. పి. జిల్లా మెజిస్ట్రేట్‌ను కలవగోరగా ఆయన ఇంటర్వ్యూ యివ్వ నిరాకరించారు.

విళంబి సం॥ ఆషాఢ బ॥ పంచమి
ప. 12-12 శతభిషం. వ. 11-28
సా. వ. 6-28 మొ; 8-14 వరకు.
(శాలివాహన శకము : 15-4-1880)
1958 జూలై 6 ఆదివారము.

విళంబి సం॥ ఆషాఢ బ॥ షష్ఠి
ప. 2-12 పూ. భా. వ. 1-58
రా. వ. 12-44 మొ; 2-32 వరకు.
(శాలివాహన శకము: 16-4-1880)
1958 జూలై 7 సోమవారము.

సహస్ర కిరణుడు

గాంధీజీ సహస్ర కిరణుని వంటి తేజోమయ? సంపన్నుడు. నాడాయన గాంచిన భావస్వప్నములు నేడు ప్రపంచపురీతిని దిద్దగలిగి వున్నవి. ఆయన ప్రతిభ అసాధారణమైనది. అది నవనవోన్మేషితమైనది. వయోవృద్ధుడైనా ఉత్తమమైన సహజ కల్పనలు ఆయన హృదయములో పెల్లుబికినవి.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూలై 6

ఆదివారము

ఆయుర్వేద వైద్యము

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలిప్రధాన రాష్ట్రపతి రాజేంద్రబాబుకు ఒక విజ్ఞప్తి సమర్పించబడినది. ఇందులో ఆయుర్వేదమును ఇతోధికముగా ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఉద్ఘాటించబడినది. రాష్ట్రపతి తమ సమాధానములో ఆయుర్వేదమునకు ప్రోత్సాహము కల్పించవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము యీ ఆదేశమును గమనించవలెను. కేవలము బోర్డులను నెలకొల్పుటవలన, కమిటీలను వేయుటవలన, ఉపన్యాసాలు చెప్పుటవలన ఆయుర్వేదము అభివృద్ధి నొందజాలదు. ఆయుర్వేద అభివృద్ధికి తగిన యేర్పాటులను నిర్మాణాత్మకముగా చేయవలెను. ఈ యేర్పాటులనుగూర్చి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తక్షణమే తగిన చర్యలను తీసికొనవలెను.

సకల భారతస్థాయిలో ఆయుర్వేద విజ్ఞానమును అభివృద్ధి చేయవలసియున్నది. ఇందుకొరకు ఆధునిక పరిస్థితులను దృష్టిలో నుంచుకొని పరిశోధన జరుగవలసియున్నది. కొన్ని నూర్ల సంవత్సరాలనుండి ఆయుర్వేద వైద్య రంగములో పరిశోధన స్తంభించిపోయినది. తిరిగి యీనాడు యీ రంగమున పరిశోధనకు ప్రత్యేక ప్రాధాన్యత నీయవలసియున్నది. ఇందుకొరకు సమస్త భారతానికి ఉపయుక్తమగుసంస్థ నొకదానిని స్థాపించవలసిన ఆవశ్యకత కలదు. ఈ సంస్థ ఆయుర్వేద విశ్వవిద్యాలయముగా రూపొందుటమిక్కిలి అవసరము. ఆయుర్వేద వైద్య మండలివారు సమర్పించిన నివేదికలో ఇటువంటి విశ్వవిద్యాలయ స్థాపన ఆవశ్యకతనుగూర్చి ప్రస్తావించి, ఇందుకు హైద్రాబాదు తగిన స్థలమని తెలిపియున్నారు. హైద్రాబాదు భారతదేశములో కేంద్ర స్థానము నాక్రమించుచున్నది. ఇటువంటి కేంద్ర స్థానములో ఆయుర్వేద విశ్వవిద్యాలయము నెలకొల్పవలెనని చేసిన ప్రతిపాదన చాల సమంజసమైనది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఇందుకొరకు కావలసిన ప్రాథమిక పరిశీలననుగావించి, కేంద్ర ప్రభుత్వము సహాయముతో యీ మార్గమున ముందడుగువేయవలెనని మేము సూచించుచున్నాము.

ఆయుర్వేద వైద్యమండలి వారు తమ విజ్ఞప్తిలో చేసిన కొన్ని సూచనలు గమనించదగియున్నవి. ప్రతి రాష్ట్రములో ఒక అష్టాంగ ఆయుర్వేద వైద్యశాలను నెలకొల్పవలెనను ప్రతిపాదన వీనిలో మొదటిది. దేశములోని వివిధ ప్రాంతాల యందలి మూలికలను పరిశీలించి, వానిని సంగ్రహించవలెననునది రెండవ ప్రతిపాదన. కొన్ని కుటుంబాలమట్టుకే పరిమితమైన చిట్కా వైద్యమువంటి ఆయుర్వేద విజ్ఞానమును సేకరించి, దానిని ప్రజా సామాన్యముకు ఉపయుక్తమగునట్లుగా అభివృద్ధి చేయవలెననునది మూడవ ప్రతిపాదన. దేశములో వివిధ ప్రాంతాలయందలి గనులు మరియు వైద్య విజ్ఞానమునకు వాని ఉపయోగమును గూర్చి సమాచార సేకరణ జరుగవలెననునది నాలుగవ ప్రతిపాదన. ఆసవ అరిష్టాదులమీదే ప్రస్తుత నిషేధమును తొలగించవలెననునది అయిదవ ప్రతిపాదన. పాదరసము, గంధకము మొదలైన వానిమీద తగిన కంట్రోలు విధించవలెననునది ఆరవ ప్రతిపాదన. ఈ విధముగా యీ విజ్ఞప్తిలో విలువగల మరియు ఉపయుక్తమైన ప్రతిపాదనలు, సూచనలు గావించబడినవి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీనిని పరిశీలించి, ఆయుర్వేద విజ్ఞానమును ప్రోత్సహించుటకు తగిన యేర్పాటులు గావించవలెను.

బ్రిటన్ తూర్పుకోస్తా మీద అణ్వాస్త్ర ప్రయోగం?

ఒక అమెరికన్ పైలట్ ఆకాశ రామన్న లేఖ

లండన్, జులై 5

బ్రిటన్ తూర్పు కోస్తాలో తాను అణుబాంబును ప్రయోగిస్తానని ఒక అమెరికన్ పైలట్ లండన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి వ్రాసిన ఆకాశ రామన్న లేఖను బ్రిటిష్ దస్తూరీ నిపుణులు పరిశీలిస్తున్నారు.

స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో ఉన్న అనేక రకాల దస్తూరీలతో యీ లేఖను పోల్చి చూస్తున్నారు.

బ్రిటన్‌లోని అమెరికన్ మిలటరీ రాజకీయ వర్గాలవారుకూడా యీ లేఖపై దర్యాప్తు సాగిస్తున్నారు.

తీరాచూస్తే యీ ఆకాశరామన్న ఉత్తరం వ్రాసింది ఒక బ్రిటిష్ రైతు కూలీ అని నేడు తెలియవచ్చినట్లు తాజా వార్త, మునుపు ఆతడు గాయల్ ఎయిర్ ఫోర్స్‌లో పనిచేశాడు. కాని మనస్తిమితం లేదని చెప్పి ఆతనిని ఉద్యోగంలో నుండి తొలగించారు. కాగా ఆ అన్యాయం వల్ల తను నష్టపడ్డాననీ ఆర్ ఐ.ఎఫ్. దృష్టిని ఆకర్షించాలనీ తానే ఆలేఖను వ్రాసినట్లు ఆ బ్రిటిష్ రైతుకూలీ ఒప్పుకున్నాడు. ఆతనిపేరు విలియం స్టేన్లీప్లేస్ (34).

సిలోన్‌లో మద్యనిషేధానికై ఓటింగ్

కొలంబో, జూలై 5

సిలోన్‌లో త్రాగుడు కొంపల్ని, బార్‌లను మూసివేయడం అవసరమా లేదా అన్న విషయమై ప్రజాభిమతాన్ని తీసుకోవాలని సిలోన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఓటింగ్‌లో మహిళలు కూడా పాల్గొంటారు.

ఓటర్ల జాబితాలో ఉన్న మొత్తం సంఖ్యలో నాల్గోవంతు మంది ఓట్లు వేస్తేచాలు; మెజార్టీ అభిప్రాయాన్ని బట్టి సిలోన్‌లో మద్యనిషేధం విషయం నిర్ణయించబడుతుంది.

బ్యూనోస్ ఐర్స్‌లో డాక్టర్ల సమ్మె

బ్యూనోస్ ఐర్స్, జులై 5

బ్యూనోస్ ఐర్స్ మునిసిపల్ క్లినిక్ డైరెక్టరుగా ఒక పెరాన్ వర్గపు డాక్టరును నియమించినందుకుగాను 9 వేల మంది డెమోక్రాటిక్ డాక్టర్లుఇక్కడ నిరవధికంగా సమ్మెచేశారు. మునుపటి డాక్టరును యీ పెరాన్ వర్గం వ్యక్తికి ఉద్యోగమివ్వడానికే బర్తరపుచేశారట.

లెబనాన్ ఆరోపణల్లో నిజం కనిపించలేదు

ఐక్యరాజ్యసమితి పరిశీలకులజట్టు నివేదికాంశం: లెబనాను ప్రభుత్వ ఆగ్రహం

న్యూయార్కు, జులై 5

లెబనాన్ విప్లవంలో పాల్గొంటున్నవారు దారాపు అందరూ లెబనాన్ ప్రజలేనని వేరే యితర దేశాలనుండి రహస్యంగా వచ్చిచేరిన వారున్నారని చెప్పజాలమనీ లెబనాన్ పరిశీలకుల జట్టు తమ నివేదికలో నిన్న పేర్కొన్నది. ఈ నివేదిక నిన్న ఐక్యరాజ్య సమితికి అందజేయబడింది.

ప్రతిపక్షాల వారివద్దగల ఆయుధాలన్నీ అమెరికా, బ్రిటన్, ఇటలీల్లో తయారయినవేనని అవి లెబనాన్‌కు ఎలా చేరాయన్న విషయం వివరించజాలమని పరిశీలకులు తమ నివేదికలో పేర్కొన్నారు. లెబనాన్ ప్రభుత్వం పట్టుకున్న ఖైదీల్ని కూడా విదేశీవిప్లవ సంఘాలవారు అనినిరూపించే ఉపపత్తి ఏమీ లభించలేదట.

ఇద్దరు సిరియన్ ఖైదీలు పోలీసుల బలవంతాన విప్లవకారులమని చెప్పవలసి వస్తున్నదని చెప్పారట. లెబనాన్ తూర్పు ప్రాంతంలో సరిహద్దుల కిరుప్రక్కల నివసించేవారూ ఆ సరిహద్దుల్ని దాటుతుండడం ఆయుధాలు ధరించడం మామూలు వ్యవహారంగానే ఉందని పరిశీలకుల జట్టు తెలిపింది.

బీరుట్, ట్రిపోలీ, సైద్యా నగరాల్లో కొన్నిచోట్లకు యీజట్టు వెళ్ళజాలకపోయింది. లెబనాన్ దక్షిణ ప్రాంతం అంతా విప్లవకారుల అధీనంలోనే ఉన్నదని తెలుస్తున్నది.

లెబనాన్ తిరిగి ఫిర్యాదు

ఐక్యఅరబ్ రిపబ్లిక్ తమ లెబనాన్ వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుంటున్నట్లు మళ్ళీ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేయాలని లెబనాన్ ప్రభుత్వం నిశ్చయించింది. డాగ్ హామర్షెల్డు నివేదికను, పరిశీలకుల జట్టునివేదికను నిన్న లెబనాన్ మంత్రివర్గం పరిశీలించింది. రిపబ్లికు అధ్యక్షుడు చామోన్ అధ్యక్షత వహించాడు. తీసుకోబడిన నిర్ణయాలు వెలువరించబడలేదు. కాని లెబనాన్ వ్యవసాయ మంత్రి ఖాజిఖలీల్ విలేఖరులతో మాట్లాడుతూ లెబనాన్ పరిశీలకులజట్టు యు. ఎన్. కార్యదర్శి ప్రధాని ప్రభావంక్రింద పనిచేసే అన్నీఅబద్ధాలువ్రాసి నివేదించిందని కొంత ఉద్రేకంతో చెప్పాడు.

ఇకపోతే బీరుటు నగరంలో తీవ్ర యుద్ధం సాగుతూనే ఉంది. నిన్న ప్రారంభించబడిన యుద్ధం పదిగంటల పాటు సాగింది.

బీరుట్ ముట్టడి

బీరుట్ నగరాన్ని తూర్పునుండి దక్షిణంనుండి యితర ప్రాంతాలతో ఏమాత్రం సంబంధం లేకుండా విప్లవకారులు దారులుమూసి తమ ఆధీనంలోకి ఆ ప్రాంతాలను తెచ్చుకున్నారని నేటిఉదయం వార్తలవలన తెలుస్తున్నది. విప్లవకారులదళాలు బీరుటుకు 5 కిలోమీటర్ల దూరానికి వచ్చాయట కూడా.

ప్రతిపక్షాల హర్షం

లెబనాన్ వ్యవహారంపైఐక్యరాజ్య సమితి కార్యదర్శి ప్రధాని డాగ్ హామర్షెల్డు నిన్న వెల్లడించిన అభిప్రాయమూ, పరిశీలకులజట్టు సమర్పించిన నివేదిక లెబనాన్ ప్రతిపక్షాలకు హర్షదాయకమైనాయి. మాజీ విదేశాంగ మంత్రి ఫిలిప్పీ టాల్కాని జాన్ని మరుగుపరచడంఅసాధ్యమనీక్రమంగా ప్రజలకునిజంతెలుస్తున్నదనీ అన్నాడు. ప్రతిపక్ష వామపక్ష నాయకుడు సాహెబ్ సలాం ఏతటస్థని జాయితీ వరుడగు పరిశీలకుడయినా లెబనాన్‌లోని సత్యాన్ని గమనించకపోడు అన్నాడు.

ఇక గ్రామాల అభివృద్ధికీ, లోపాలకూ పంచాయతీ సమితులదే బాధ్యత

నాదెండ్లలోపంచాయతీసమితిప్రారంభోత్సవంలో ప్రసంగాలు

(స్వ. వి.)

గుంటూరు, జులై 5

"ప్రజాస్వామ్య పరిపాలనకు సంబంధించిన చరిత్రలో వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టేఘట్టంఈనాడు ఆరంభం అయింది. ఇదిచాలా ముఖ్యమయినరోజు. ప్రాంతీయంగా ఉన్న ప్రజలకు అధికారాలను, బాధ్యతలను అప్పగించటానికి ఈ పంచాయతీ సమితులు ఏర్పడినవి. వీటిని చక్కగానిర్వహించుకొన గలిగిననాడే మీ అభివృద్ధి మీ పురోగమనం సులభసాధ్యం అవుతుంది" అని జులై 1 వ తేదీ ఉదయం నాదెండ్లగ్రామంలో పంచాయతీ సమితికి ప్రారంభోత్సవంచేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధిశాఖడిప్యూటీ కమీషనరు శ్రీ కె. బి. లాల్ ఉద్ఘాటించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంగళరెడ్డి సభకు అధ్యక్షతవహించారు.

ఈ పంచాయతీ సమితిలో 27మంది గ్రామాల పంచాయతీ అధ్యక్షులు, చేర్చుకొన్న 5 గురు సభ్యులుఉన్నారు.

శ్రీ కె. బి. లాల్ ప్రసంగిస్తూ, ఈ పంచాయతీసమితి ప్రయోగాత్మకంగా నెలకొల్పబడిందనీ, ఈప్రయోగం ఫలితాలను బట్టి దీనికి సంబంధించిన శాసనం మొదలైనవి చేయబడుతవని అన్నారు.

ఒకవైపు జాతీయ విస్తరణ సేవా కేంద్రం ఆఫీసరు వారిసిబ్బంది, వేరొకవైపు పంచాయతీ సమితి సభ్యులూ పరస్పరం సహకరించుకొంటూ మీ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచుకోవాలని ఆయన అన్నారు.

అనంతపురంలో బహిరంగసభ జరిగింది, దానికి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, స్థానిక పరిపాలనామంత్రి శ్రీ డి. సంజీవయ్య, ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు, యూనియన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు మంత్రి శ్రీ కె.సి. రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయ్ గారలు శుభాకాంక్షలు పంపారు.

శ్రీ వి. విశ్వేశ్వరయ్య, ఎం.ఎల్.ఎ. ప్రసంగిస్తూ, ఈ సమితులు ప్రజలభవిష్యత్తును తీర్చిదిద్దటానికే నెలకొల్పబడినవనీ, తత్కారణంగానే వాటికి అధికారాలుగూడా ఇవ్వబడటం జరిగిందనీ, ఇకముందు తమ పిల్లలకు విద్యలేదన్నా గ్రామాలకు రోడ్లు లేవన్నా, గ్రామాలు ఏ రంగంలో వెనుకబడినా ఆ తప్పంతా పంచాయతీ సమితులదేనని, కనుక అలాంటి తప్పులు ఇతరులు వేలుపెట్టి చూపించనవసరం లేకుండా ఉండేటట్లుగా ఇవి వ్యవహరించాలనీ అన్నారు. ఈనాడు ఈ సమితులు చక్కగా పని చేయగలిగితే వీనికి జిల్లాబోర్డు అధికారాలు గూడా ఇవ్వబడతవనీ, గనుక ఈనాడు ఇవ్వబడిన అధికారాలు అన్ని విధాలా సద్వినియోగము చేసుకోవాలనీ, ఇకముందు ప్రజలు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా, ఇక జిల్లా కేంద్రం అయిన గుంటూరుగాని, రాష్ట్ర ప్రభుత్వ కేంద్రస్థానం అయిన హైదరాబాదుగానీ పోనవసరం లేదనీ అన్నారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఇకముందు పంచాయతీ సమితులు ఆయా ప్రాంతాలలో చేయవలసిన పనులను నిర్దేశిస్తవనీ, వాటిని కార్యరూపంలో పెట్టడంవరకే తమ పని అనీ, తమ సహకారం సమితికి ఎప్పుడూ ఉంటుందనీ అన్నారు.

తత్ఫలితంగా పంచాయితీ సమితులు ఏర్పడటం జరిగింది.

ఏదైనా, మీరు ఈ వధకంమీద నమ్మకంగలిగి సదుద్దేశంతో పనిచేసికోగల్గితే మీకు మంచి భవిష్యత్తే ఉన్నది మీ భవిష్యత్తుకు మీరే కర్తలు అన్న విషయం మాత్రం బాగా జ్ఞాపకం ఉంచుకొండి. ఒకరికకొరు సహకరించుకొంటూ ముందుకు నడవండి.

పిమ్మట బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి వందన సమర్పణతో సభ సమాప్తమయినది.

వర్షం కురిసిన కారణంగా గ్రామంలోనికి జీపులుపోయే వీలు లేనందువల్ల గుంటూరునుండి వచ్చిన వారందరూ రెండెడ్ల బండ్లమీద గ్రామానికి ప్రయాణం చేశారు. తత్ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం జరగాలని, అందుకు సమితి వెంటనే పూనుకోవాలని అందరు అన్నారు.

"వెనుకబ్రిటిషుప్రభుత్వంకాలంలో అనేకమంది ప్రభుత్వోద్యోగులు దేశభవిష్యత్తునుగూర్చి ఎన్నో కలలు కన్నారు. ఈ నాడు మనకు స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చి పది సంవత్సరాలు దాటింది. కాని ఆ నాడుకన్న కలలన్నీ పూర్తిగా నెరవేరినవని నేను అనుకోను. అంతమాత్రాన దేశం ముందుకు పోలేదనికాదు. ప్రపంచచరిత్రలో ఏ దేశమూ ముందుకు పోలేనంతగా మన భారతదేశం ఈ పది సంవత్సరాల కాలంలో ముందుకు పోయింది. ఇది చాలా గొప్ప విషయం. కాని ఈ ముందుకు పోవడం చాలదు ఇంకా పురోగమనాన్ని సాధించాలి. అందుకే ప్రణాళిక అమలు జరుపుతున్నాం. మొదట అనుకొన్నదానికన్నా ప్రణాళిక అమలునకు నేడు ఎక్కువ ధనం ఖర్చుఅవుతున్నది అనేక కారణాలవల్ల. అయినా ప్రభుత్వం వెనుకంజవేయక ప్రణాళికను అమలు జరుపుతున్నది. ఇంత ఎందుకు చేస్తున్నదీ అంటే మన దేశాన్ని అన్ని విధాల ఉన్నత స్థితికి తీసికొనిపోవటానికే.

ఈ సందర్భంలో ఒకటి చెప్పాలి.

ప్రభుత్వం ఇంతధనం ఖర్చుచేస్తున్నా ప్రజా సహకారం ఉండాలి. కాని ప్రజలలో కులమత భేదాలు, ప్రాంతీయ విభేదాలుపోలేదు. అలాగే అధికారులలోనూ వెనుకటి భావాలు ఇంకా కొందరిలో ఉన్నవి. ఈరెండూ పోవాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో ప్రజలకుగూడా అధికారాలు ఇస్తే, ప్రజలు బాధ్యతతో తమ భవిష్యత్తు నిర్మాణానికి తామే పూనుకొంటారని ప్రభుత్వం గుర్తించి ఈనాడు అధికారాలను ఇస్తూ పంచాయితీ సమితులుపెట్టింది. ఈ అధికారాలను ప్రజలకు ఇవ్వటమే, పరిపాలనలో ప్రజలను భాగస్వాములనుగా చేయటమే అధికార వికేంద్రీకరణ అనీ, పరిపాలనా వికేంద్రీకరణ అనీ అంటున్నారు.

తత్ఫలితంగా పంచాయితీ సమితులు ఏర్పడటం జరిగింది.

ఏదైనా, మీరు ఈ వధకంమీద నమ్మకంగలిగి సదుద్దేశంతో పనిచేసికోగల్గితే మీకు మంచి భవిష్యత్తే ఉన్నది మీ భవిష్యత్తుకు మీరే కర్తలు అన్న విషయం మాత్రం బాగా జ్ఞాపకం ఉంచుకొండి. ఒకరికకొరు సహకరించుకొంటూ ముందుకు నడవండి.

పిమ్మట బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి వందన సమర్పణతో సభ సమాప్తమయినది.

వర్షం కురిసిన కారణంగా గ్రామంలోనికి జీపులుపోయే వీలు లేనందువల్ల గుంటూరునుండి వచ్చిన వారందరూ రెండెడ్ల బండ్లమీద గ్రామానికి ప్రయాణం చేశారు. తత్ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం జరగాలని, అందుకు సమితి వెంటనే పూనుకోవాలని అందరు అన్నారు.

వరంగల్లులో మహాత్మాగాంధీ ఆసుపత్రి విస్తరణ

9 లక్షల స్కీముతయ్యారీ; జిల్లాలో ఇతర చోట్లకూడ వైద్యసౌకర్యాలు

(స్వ. వి.)

వరంగల్, జులై 5

మహాత్మాగాంధీ ఆసుపత్రిలో యిప్పుడున్న బెడ్లకంటె యింకా 200 బెడ్లను ఎక్కువ చేయుటకు గాను పై అంతస్థును నిర్మాణం చేయుటకు రు- 9 లక్షల అంచనా పంపించబడినదని యీవర్కు యీ ఆర్థిక సంవత్సరం లోగా చేపట్టబడగలదని జిల్లా వైద్యశాఖాధికారి, మహాత్మాగాంధీ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంటు అగు అబుల్ కలాం సిద్దీఖి మావిలేఖరితో మాట్లాడుతూఅన్నారు.

ఇదేకాక హన్మకొండలోగల తయ ఆసుపత్రిలో 15 మంచాలతో కూడిన ఒకవార్డును నిర్మించుటకు రు- 25వేలు ప్రభుత్వం మంజూరు చేసిందనీ, యీ వార్డు నిర్మాణం చాలా చురుకుగా సాగుతున్నదనీ కూడా ఆయన అన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో 16 మంచాలతో కూడిన ఒక ఆసుపత్రి నర్సంపేటలో తెరుచుటకు 16మంచాలతోకూడినవార్డులను మానుకోట, జనగామ, ములుగు వర్ధన్నపేటలలో నిర్మించుటకు గాను రు- 15వేలు ప్రతిదానికి ఖర్చుచూపిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించబడినదని సిద్దీఖి తెలిపారు.

కార్యాలయ కార్య కలాపములు వైద్యవృత్తి మొదలగునవి ఒకే సివిల్ సర్జన్ చేయలేదని ప్రభుత్వం గుర్తించి మరియొక సివిల్ సర్జన్‌ను వరంగల్ మహాత్మాగాంధీ హాస్పిటాల్ లో నియమించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని కూడా తెల్పినారు-

మెడికల్ కాలేజి స్థాపన గురించి మాట్లాడుతూ, శ్రీ సిద్దీఖి ప్రజలు కనీసం 5 లక్షల రూపాయలను విరాళంగా యిచ్చేపక్షంలో భారత ప్రభుత్వం 50 లక్షల రూపాయలు యివ్వటానికి సిద్ధంగా యున్నదన్నారు- కాని వరంగల్లుజిల్లా ప్రజలు యీ విషయంలో తగిన ప్రోత్సాహం చూపటంలేదు తిరుపతి— కాకినాడ ప్రాంతాలప్రజలు అప్పుడే డబ్బు జమకట్టి మెడికల్ కాలేజీలను స్థాపించుకున్నారు. కాబట్టి వరంగల్లు ప్రజలు ముందుకు వచ్చి తగినశ్రద్ధ తీసుకొని మెడికల్ కాలేజీల స్థాపనలో పనిచేయాలన్నారు-

కార్యాలయ నిర్మాణం కొరకు, నర్సుల గృహములకొరకు 2·11 లక్షల రూపాయలను మంజూరు చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రపోజల్సు పంపించబడినవని కూడా సిద్దీఖి తెల్పారు-

సాలార్జంగు మ్యూజియం వల్ల లక్షన్నర ఆదాయం

ప్లవ్యాధి2న్నర లక్షల మందికి సోకిందట; 1951-52లో బేగంపేట పబ్లిక్ స్కూలుకై అత్యధిక ఖర్చు

హైద్రాబాద్, జులై 5

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో యీ వేళ ప్రశ్నోత్తరాల సమయమందు శ్రీ శ్రీరామ్మూర్తి వేసిన ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రం మొత్తంమీద ఇన్‌ఫ్లుయెంజా వ్యాధికి 244932మంది గురయ్యారనీ వారిలో 28 మంది మరణించారనీ తెలిపారు. వ్యాధి నిరోధానికి, రోగులచికిత్సకు ప్రభుత్వం గైకొన్న వివిధ చర్యల నాయన వివరించారు.

అనంతపూర్ జిల్లాలో అగ్ని నిర్వాపక దళ కేంద్రాల్ని యేర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వంముందు లేదని శ్రీ ఎం. రాజారాంకు హోం మంత్రి తెలియజెప్పారు.

బెల్లం వ్యాపారం

రాష్ట్ర సాధారణ అమ్మకంపన్ను చట్టం ప్రకారం బెల్లం వ్యాపారస్తులు రు 6 ఫీజుకట్టినమోదుకావాలనీ కాని తమ పొలాలలోనే పండిన చెరకుతో బెల్లంతయారుచేసి వ్యాపారం చేసే వారయితే ఈ ఫీజు కట్టనవసరంలేదనీ ఆర్థికమంత్రి శ్రీ వెంకట్రామరాజుకు చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 67025 రక్షిత కవులుదారులున్నారనీ అక్రమంగా తమరిని బేదఖలీకి గురిచేశారని 1508 మంది దరఖాస్తులు పెట్టుకోగా తిరిగి 1120 మందికి ఆ భూములు యిప్పించబడినాయనీ రెవెన్యూ మంత్రి శ్రీ ఏగూరు చిన్నప్పప్రశ్నకు జవాబిచ్చారు.

నాగార్జునసాగర్ కాల్వలు

శ్రీ వి. గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎడమ, కుడికాల్వల కెపాసిటీ 11 వేల క్యూసెక్కులనీ, ఖోస్లా కమిటీ మార్గం కుడిప్రక్కన 24 వేల క్యూసెక్కులు, ఎడమ ప్రక్కన 11 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించే కాల్వలు త్రవ్వాలని సూచించిందనీ కున్వర్ సేన్ కమిటీ యీ వివరాలేమీ సూచించలేదుగాని కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ కుడి కాల్వ కూడా 11 వేల క్యూసెక్

అజ్ఞాత వీరుడు పండుగ శాయన్న

శ్రీ నందినేని అచ్యుతారెడ్డి

అవిభారతీయులు మండ్లపై సాము చేయుచున్న రోజులు. భారతమాత అన్యులఅధీనయై ఎంతో బాధపడుచున్న రోజులు. ఆ సమయమున ఎందరో సుప్రసిద్ధ నాయకులు జన్మించిరి. భారతీయ స్వాతంత్ర్యమునకై ఆకాలమున శివాజీమొదలు బాపూజీ వరకు ఎంతరోసుంది పోరాడిరి. ఆమధ్య కాలములో పోరాడినమహనీయులలోపండుగశాయన్న అగ్రగణ్యుడు.

ఇతడు 1811లో మహబూబ్‌నగరము జిల్లాలోని మెర్గొనపల్లె గ్రామమున జన్మించెను తండ్రి అనంతుడు; తల్లి శాయమ్మ. ఆపుణ్య దంపతుల గర్భమునతెనుగుతల్లి కోముల వంటగా జన్మించిన మహాను భావుడు మన శాయన్న. ముదిరాజ వర్ణస్థుడు. చదువుసంధ్యలు బొత్తిగా శూన్యము.

తన బాల్యము అంతయు పశువుల కావరిగాగడిపి ప్రౌఢవయస్కుడాయెను. అట్టి తరుణము కావరి పని వదలి ధనికులకు వెనుదిరిగి కంటకము కాబోయెను. ఆకాలమున ధనికవర్గమువారు ప్రజల నెక్కువగా పీడించుచుండిరి. ఇది శాయన్నకు నచ్చలేదు. వారి గర్వమణచుటకై గృహము వదిలి అడవులపాలయ్యెను. ఆ సమయమున యితనికి యిద్దరు అనుచరులు గలరు. ఒకడు రాంపురపు శివన్న. రెండవవాడు గుగ్గిళ్ళ ముత్తిలన్న-వీరిద్దరు అగ్నికి వాయువు తోడయినట్టయ్యి తోకలు త్రొక్కిన త్రాచులవలె విజృంభించిరి. అట్టి కాంతారములో ఇంకెందరో లంబాడీలు అతనిపక్షము వహించిరి. వారిలో కొందరి నామములు ఈక్రింద నుదాహరింపబడుచున్నవి.

1. టోపెగాడు, 2. చినగిరిగాడు, [illegible] 4. దవ్వు చిన్నె [illegible] న్న, 6. రాపోలు [illegible] దుల బాధముత్తన్న, 8 ఎఱుకల మంచి నర్సయ్య.

వీరందరు ఆజానుబాహులు. ఒడిదిరిగిన కండరములు గలిగి నరసింహములవలె కానవచుచుండిరి. వీరిది ప్రతి విషయమునందు ఒకరి కన్న మరొకరిది పైచేయి.

ఇప్పుడు నాతపస్సు సిద్ధించినది అని శాయన్న ధనికుల గర్వమణచి బీదల కష్టనష్టములు బాపుదునని ఖయలుదేరెను. ఆకాంతారమునందు కుడకచర్లకు సమీపమున పావిరాల బండను స్థలము చేరి అద్భుత ఆశ్రయ మేర్పరచుకొనిరి. అది వ్యాపారస్థుల ముఖ్యబండ్లదారి. ఆ సమయమున వీరెందరో ధనవంతులను దోచి బీద సాదలకు పంచిపెట్టిరి. వీరుదోచిన ముఖ్యఘట్టములలోనత్తూరి రామన్న బండ్లదోపిడి ముఖ్యమైనది.

ఆనాడు అర్ధరాత్రి అమావాస్య నత్తూరి రామన్నవృషభళ కటములు పండ్రెండు తాండూరికేగుచుండెను. కాచుకొనియున్న శాయన్న కొదమసింగమువలె ముందునతరికి తన పిడి భుజమానిచ్చెను. శకటము లాగిపోయినవి. శకునించిన బండ్లవారు మేల్కాంచి ఏపిశాచమో లేక యేమార్కమ్మనియో యని ముచ్చటించుకొనసాగిరి.

ఈసంగతి శాయన్నవిని వీరుడను నేనేనని బదులు కేకవేసెను. వారందరు బండ్లపైనుండిదిగి శాయన్నను భయపెట్టసాగిరి. కాని తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు లెదురునాయను కొని వీరులైనచో నాతో పోరాడుడనెను. అందరు బెల్లమునకు చీమలు బట్టిన మాదిరి ఎంతసేపు పోరాడిన లాభము లేకపోయెను. వీరుడువారిని త్రోసిపుచ్చి నాదెబ్బ చూపింతునని పెద్ద కేక వేసెను. కేకవిన్నంత మాత్రమున అతనిపక్షమువారు చేకు చెట్లపైనుండి "గుబగుభామని దుమికిరి. అప్పుడు ప్రతివాని కొకటి వంతున తన పక్షమువారికి బియ్యపు నంచులనెత్తి తాను రెండు నెత్తుకొని వారి ఆశ్రయము చేరిరి.

తరువాత మంది పొలగ్రామస్థుడు రజకుడొకడు తన వివాహ నిమిత్తమై సహాయముకోరగా ఆ సంచులనిచ్చి వేసెను. అంచులకు కుటుంబమంతన్న ధనుగరుమందను (జాడాపురం)దోచి కోటెలకొండ భీమమ్మగారి గొర్రెల బలియిచ్చి రజకుని వివాహమక్కడనే విజయవంతముగా జేసెను. ఈసంగతి తెలుసుకొని రాక్షసవచ్చి విటరాణి గృహము జొచ్చెను. వెంకటరెడ్డి శాయన్నను ఎవరుబట్టగలరని గ్రామ ప్రజల ప్రశ్నించెను. తుప్పలయ్య అను హరిజనుడు నేను బట్టగలనని సమాధానమిచ్చెను.

వెంటనే తుప్పలయ్య గ్రామ మున సబు ఆజ్ఞప్రకారము సురాపానము లు చ్చుకొని మదపు టేనుగు వలె కొదమసింగమగు శాయన్న పైకురికెను. ఇద్దరు ఘోర ముష్టి యుద్ధము సలిపిరి. యుద్ధమందు తుప్పలయ్య ఏనుగు వలె పీనుగ అయ్యెను. ఇది వెంకటరెడ్డి చేయించిన పని యని గ్రహించి కసి తీర్చ ప్రయత్నించెను. కాని కాలము సరిపడలేదు.

తుదకు గూఢచారులకు వశము కాలేదు. అతని విటరాణికి లంచ మిచ్చితుదకు 1877లోబందిగానొనిరి.

ఆకాలమున భారత ప్రతినిధిగా లిట్టన్ ప్రభువుగారేతెంచిరి. ఆ సమయమున భారతదేశమందు గొప్ప కాటకము ప్రబలియుండెను. అట్టి కాటక విషయములో ఎవ్విధమయిన సహాయమొనర్చలేదు. అందువల్ల లిట్టన్ ప్రభువును హతమార్చ వలెనని ప్రయత్నించెను. అందువలననే ఆంగ్ల ప్రభుత్వము ఖచ్చితముగా ఒత్తిడి తెచ్చెను. అయినప్పటికీ, ఆకాటకములో పరిసర ప్రాంత ప్రజలకు కన్నతండ్రియై నిలిచిన మహనీయుడు. ఆతరుణము మూడు వేలకుపైగా పెళ్ళిళ్ళు చేసిన పెద్ద. తన సర్వస్వము బీదసాదలకు పంచిపెట్టిన ప్రభువు.

శాయన్నను బందీచేసిన సంగతి లిట్టన్ ప్రభువుకు తెలియజేయగా న్యాయ-అన్యాయములు విచారించకయే ఉరి శిక్ష విధించెను. అతని ఉరి మహబూబ్‌నగర్‌లో 26 జనవరి 1878 సంవత్సరమున తీసిరి. కోటాను కోట్ల ప్రజలు కంట నీరు పెట్టిరి.

ఇదే విధముగా ఆంధ్రులకు కొన్ని ముఖ్యమైన చారిత్రాత్మక దినములు గలవు. అందులో అక్కన్న-మాదన్నల ఉరి శిక్షయు 26 మార్చినాడు జరిగెను. సర్వాయి పాపని ఉరి శిక్షయు 19 ఫిబ్రవరి నాడు జరిగెను. అక్కన్న-మాదన్నల తలలు నరికి 26 నూర్చిన ఢిల్లీకి పంపబడినవి. సర్వాయి పాపని మొండెము హైద్రాబాద్ నగరమున ప్రేలాడతీయనైనది.

వారియొక్క రక్తపాతము ప్రతి ఆంధ్రునికి ప్రతిక్షరయందు, ప్రతిభవనియందు, ప్రతి తంతుకమునందు ఇమిడి ప్రవహించుచున్నది. వారినిమరు నముజన్మజన్మాంతరమునురువరాదు.

తెలుఁగుసామెతలు

శ్రీ నూకల సత్యనారాయణశాస్త్రి

"ఆలివంకవారలాన్నజంధుబు",
"తల్లివంకవారు తనకు హితులు"
"తండ్రివంకవారు దాయాదులగుదురు"
"భక్తివంకవారు పరమ గురులు"॥
"అయ్యా వచ్చుదనుక యమ వనయాగునా?"
"వైద్యుడరుగు వరకు వ్యాధి వలెను?"
"తాత వచ్చుదనుక తద్దినమాగునా?"
"బత్తి కలుగుదనుక మిత్తి వలెను?"
"లోభి సొమ్ములన్ని-లోకుల పాలురా"
"దొంగసొమ్ములన్ని దొరలపాలు."
"లంజ సొలమ్మున్ని-లంచాల పాలురా"
"రాజు సొమ్ములన్ని- జాళ్ళ పాలు"
"అలుకు నింట ముగ్గు లొలికిన నది మేలు"
"పూలఁబడిన మేలు కాలం జారి."
"చేతి రొట్టె జారి నేతఁ బడ్డను మేలు"
"పందదార పాల బడిన మేలు."
కన్నియ విడియుట కిల్లును,
సన్నాహము చేయ ధనము,-
సన్నిహిత హితులే!
క్రొన్ననలు జొనుప జుట్టును,
సన్నాసికి పెండ్లి చేయ సర్వము నెరువా.
ఏలూరు సంతకేగుచు
పేలా నది కెట్టి మునుగ- విని యనిరి ప్రజల్
పలకుఁ దీయుట యీతని?
"పేలాభము లేక కెట్టి యేటిని బడునే?"
జననియె విషమిడ నుతునకు
జనకుఁడె తన సుతుల నమ్ము
నమకట్టంగన్
జనపతియె కొల్లగొట్టఁగ
కను "కంచెయె చేను మేయ
కాచెడివెవరో!
చొరన సుతునెఱుగు మార్వ్య
పైహికమందు
భ్రాత నెఱుగు ధన వి-భాగమందు
లేమ గుణము నెఱుగు లేమి
కల్గిననాడు
హితుని గుణము నెఱుగు
మిడుములందు.
ప్రజల కోపముగల ప్రభువున
కాత్మీయుడన్నవాడొకండు సున్న జగతి!
ప్రజ్వలించుచున్న వహ్నికి
నాత్మీయుడన్నవాడొకండు సున్న జగతి.
వండుకొన్న యన్ను కుండెడి
నొక కూర
అడుగుకొన్న యన్ను కన్నియవియె.
కట్టుకొన్నవాని కెట్టెని
యొక యిల్లు
అడ్డెకున్నవాని కన్ని యవియె.

దేశంలో పరిశోధనా సంస్థలు

ఇటీవల సాధించిన విజయాలు

దేశంలోని మొదటి జాతీయ పరిశోధనాలయం నెలకొల్పబడి యిప్పటికి యించుమించుగా దశాబ్దమైంది. నిర్మాణం, సజ్జీకరణ పూర్తి అయిన తర్వాత జాతీయ పరిశోధనాలయాలు జాతీయాభివృద్ధికి దోహదం చేసే పరిశోధనా కార్యక్రమాలెన్నో ప్రారంభించాయి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే ప్రతిపాదిక పరిశోధనలు సాగించాయి.

జాతీయ పరిశోధనాలయాల పరిశోధనల ఫలితంగా బొగ్గును శుద్ధి చేసే పెద్ద యంత్రాగారాలు మూడు నెలకొల్పబడ్డాయి. ఇట్టి యంత్రాగారాలు మరో రెండు త్వరలో పూర్తి కానున్నాయి.

భారతదేశంలో మామూలుగా నూరికే దొక్క ఇనుములో కొంత భాస్వరముంటుంది. అందువల్ల దానిని ఉక్కుగా మార్చడం కొంత కష్టం. ఈ ప్రక్రియను సులభం చేసే విధానం కనుగొనబడింది. నికెలుకు బదులు మాంగనీస్‌ను వాడి, స్టెయిన్లెస్ స్టీలును తయారు చేసే విధానాన్ని జెమ్‌షెడ్‌పూర్ లాబరేటరీలో కనుగొన్నారు.

జాతీయ లోహ పరిశోధనాలయంలో మాంగనీసు, క్రోమైటు, వోల్ఫ్రాం, పైరిటిస్ మొదలైన ఖనిజాలను శుద్ధి చేసే ప్రక్రియలు కనుగొనబడ్డాయి.

యురేనియం ఖనిజాలను శుద్ధి చేసే విధానాలను గురించికూడా పరిశోధనలు జరిగాయి. ఈ పరిశోధనల ఫలితంగా బీహారుతో ఘాట్‌శిలాలో ఒక యురేనియం శుద్ధి యంత్రాగారం స్థాపించబడింది.

శుద్ధమైన మాంగనీసు లోహాన్ని ఉత్పత్తి చేయడానికి కొన్ని విద్యుత్ప్రక్రియలు కనుగొన్నారు. ఈ లోహాన్ని ఉత్పత్తి చేసేందుకు జంషెడ్పూర్ లాబరేటరీ వద్ద ప్రయోగాత్మకంగా ఒక కర్మాగారం నెలకొల్పబడింది. ఈ కర్మాగారంలో రోజుకు 32 పౌన్లు లోహం ఉత్పత్తి అవుతోంది.

జాతీయ పరిశోధనాలయాలలో అనేక రసాయనాల ఉత్పత్తికి క్రొత్త పద్ధతులు కనిపెట్టారు. "పెన్సిలిన్"కు ప్రత్యామ్నాయంగా "కార్పయన్" అనే పదార్థం కనుగొనబడింది. అద్దకపు రంగుల తయారీలో ఉపయోగించే పైథాలిక్ ఆన్‌హైడ్రైడ్‌ను ఉత్పత్తి చేయడానికి ఒక క్రొత్త ప్రక్రియ రూపొందించారు. ఈ క్రొత్త పద్ధతిని అనుసరించి, బొగ్గు, తారుతో అతి చౌకగా పైథాలిక్ ఆన్‌హైడ్రైడ్‌ను తయారు చేయవచ్చును. రాక్షసి బొగ్గులోనుంచి పొగరాని ఇంధనాన్ని చౌకగా తయారు చేయవచ్చునని హైద్రాబాదు, జీల్‌గోరాల వద్ద జరిగిన ప్రయోగాల వల్ల తేలింది.

పారిశ్రామికంగా పనికివచ్చేవాయువుల నుండిగంధకాన్ని విడదీయడానికి రెండు పదార్థాలు కనుగొనబడ్డాయి. ఈ పదార్థాలు రసాయనికంగా తాము ఎట్టి మార్పు చెందకుండా ఈ ప్రక్రియలో తోడ్పడతాయి.

నాసి రకం మాంగనీసు ఖనిజాల నుండి మాంగనీసు సల్ఫేటును తయారు చేయడం ఎలాగో కనుగొన్నారు.

పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధనాలయంలోనికొటీన్ సల్ఫేట్ అనే క్రిమి సంహారకౌషధాన్ని ఉత్పత్తి చేయడానికి ఒక క్రొత్త పద్ధతి రూపొందించబడింది. ఆంధ్రరాష్ట్రంలో గుంటూరులో ఈ క్రిమి సంహారకౌషధాన్ని ఉత్పత్తి చేయడానికి ఒక కర్మాగారం నెలకొల్పబడుతోంది.

వంటదారవంటి పదార్థాలనుండి అస్పార్‌గిల్లస్ నైగర్ అనే బూజు సహాయంతో సిట్రిక్ ద్రావకాన్ని తయారు చేయడానికీ, సార్బిటార్లు నుండి 'సి' విటమిన్‌ను ఉత్పత్తి చేయడానికీ పద్ధతులు కనుగొనబడ్డాయి.

మద్రాసులోని కేంద్ర తోలు పరిశోధనా సంస్థ తోళ్ళను పదును చేయడానికి క్రొత్త విధానాలు రూపొందించింది. తోళ్ళను పదును చేయడానికి ఉపయోగపడే క్రొత్త క్రొత్త పదార్థాలనేకం కనిపెట్టింది. న్యూఢిల్లీలోని జాతీయ భౌతికశాస్త్ర పరిశోధనాలయంలో రేడియో రిసీవర్లలో ఉపయోగించే మైకా కెపాసిటర్లను ఉత్పత్తి చేయడానికి ఒక పద్ధతి కనుగొనబడింది.

లఘు పరిశ్రమ దారులకు ఈ నూతన ప్రక్రియ ఎంతో లాభదాయకంగా ఉంటుంది. ఈ కెపాసిటర్లను యీ పద్ధతి పరికారము ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక కర్మాగారం ఏర్పాటు చేయబడింది.

నల్లరేగడి మట్టితో మేలి రకము ఇటుకలను తయారు చేయవచ్చునని రూర్కీలోని కేంద్ర భవన పరిశోధనా సంస్థ కనిపెట్టింది. రోజుకు 2000 ఇటుకలను తయారు చేయగల చేతి మర ఒకటి రూపొందించబడింది.

వర్షాకాలంలో మట్టి గోడలు తడిసి పడిపోకుండా సంరక్షించేందుకు పూయదగు ఒక రంగునుకూడా యీ సంస్థ కనిపెట్టింది.

కలకత్తాలోని కేంద్ర గాజు కుంభ పరిశోధనా సంస్థ స్వదేశంలో లభ్యమయే ముడి సరుకులతో నురుగు గాజును తయారు చెయ్యడం ఎలాగో కనిపెట్టింది. ఈ నురుగు గాజు యొక్కువ బరువుండదు; అంతే కాక, యిది ఉష్ణ ప్రసారాన్ని నిరోధిస్తుంది; తేలిగ్గా వగలదు. అందువల్ల ఈ గాజు శీతలీకరణ యంత్రముల నిర్మాణంలోను యితర నిర్మాణ పరిశ్రమలలోను యెక్కువగా పుపయోగపడుతుంది.

మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధనా సంస్థ నాసి రకమయిన పదార్థాలనుండి సుపోషకమయిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి అనేక పద్ధతులు కనిపెట్టింది. కర్రిపెండలంనుండి బియ్యంకంటె సుపోషకమైన ఆహార పదార్థము ఒకటి ఉత్పత్తి చేయబడింది. ఆ సంస్థలో యీ ఆహార పదార్థము తయారీకి అవసరమైన యంత్ర పరికరాలుకూడా రూపొందించబడ్డాయి. చేపనెగపిండి, కాయధాన్యాలనుండి మాంసకృత్తులు; ఖనిజాలు, విటమిన్లతోకూడిన బహుళార్థ సాధకమైన ఆహార పదార్థము ఒకటి ఉత్పత్తి చేయబడింది.

ఆవ, నువ్వు గింజల పిట్టనుండి ప్రొటీన్ హైడ్రాలిసేటు అనే ఔషధము ఉత్పత్తి చేయబడింది.

లక్నోలోని కేంద్ర ఔషధ పరిశోధనా సంస్థలో దీనిని ఉత్పత్తి చేయడానికి ఒక విభాగం నెలకొల్పబడింది.

.....

అమెరికాలో కార్మిక శిశు సంరక్షణ మందిరాలు

మద్రాసు సంక్షేమశాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి అనుభవాలు

మద్రాసు రాష్ట్ర సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆనందరావు ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. ఆమె యిక్కడ జార్జిటౌన్ సైబర్‌హుడ్‌హౌస్ సంస్థను సందర్శిస్తున్నది. ఇక్కడ చూచిన విషయాలు తన రాష్ట్రంలో అమల్లో పెట్టవచ్చునని ఆమె ఆశిస్తున్నది.

జార్జిటౌన్ సైబర్‌హుడ్ హౌస్ అనే సంస్థ పగటిపూట కార్మిక తల్లుల బిడ్డల సంరక్షణ చేసే గృహం. ఇది భారతీయ ఉద్యోగినికి సమానా గృహంగా ఉపకరిస్తున్నది.

డాక్టర్ జయలక్ష్మి అమెరికాలో తాను చూచిన కొన్ని పద్ధతులను స్వరాష్ట్రంలో అనుసరించాలనుకొంటున్నది. శ్రీమతి జయలక్ష్మి డాక్టర్ల కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆమె తండ్రి డాక్టరు, సోదరుడు డాక్టరు, భర్త డాక్టరు, ఆమె డాక్టరు. ఆమెకు ప్రసూతి వైద్యురాలు. ఆమెకు ఇండియన్ విశ్వవిద్యాలయపు డిగ్రీ కాక, పబ్లిక్ హెల్త్‌లో లండన్ విశ్వవిద్యాలయం డిగ్రీకూడా ఉన్నది.

భారతదేశం ఫ్యాక్టరీలలో కార్మిక తల్లుల బిడ్డలకు పగటి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయటం అవసరమనీ, కార్మికుల జీతనాలలో కొంత చిగబట్టుమని యజమానులు దానికి పురికొంత కలిపి శిశు సంరక్షణ, వైద్య విషయాలకు సంబంధించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమానికి విరాళాలు యివ్వాలనీ ఆమె అన్నది.

ప్రస్తుతం ఆమె ప్రధాన భాగ్యత మద్రాసు రాష్ట్రం అంతటా తిరిగి మాతా, శిశు సంక్షేమ కృషిని సమన్వయపరచటం.

ఆమె వాషింగ్టన్‌లోఉండగా చిల్డ్రెన్స్ బ్యూరో సంస్థ సందర్శించింది. ఆరోగ్య, విద్యా సంక్షేమ శాఖల అధికారులతో సమావేశాలు జరిపింది. డాక్టరు జయలక్ష్మి యీ వారం తన వాషింగ్టన్ పర్యటన ముగించుకొని సమితి కార్యాలయానికి వెళ్ళి, తన నివేదిక అందజేసి, అక్కడనుంచి షికాగోలో ఒక ఆసుపత్రిలో ఉన్నత విద్యాభ్యాసం గావిస్తున్న తన భర్తను కలుసుకొంటుంది. ఆతర్వాత తిరిగి స్వదేశానికి వెళ్ళుతుంది.

"అమెరికాలో అన్నిటికంటె నాకు బాగా నచ్చిన సంగతి ప్రతి ఒక్కరూ విలయినంతగా తోడ్పడటానికి చూపిన సంసిద్ధత, వారి చెలిమి భావం" అని ఆమె అన్నది.

ఈమె సమితి ఫెలోషిప్పు కార్యక్రమం క్రింద అమెరికా పర్యటన జరుపుతున్నది.

ఇండియన్ ఇంజనీర్లపై అమెరికన్ పత్రికలో సుదీర్ఘ సచిత్ర వ్యాసం

వర్జీనియాలో ప్రస్తుతం ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న 15 మంది ఇండియన్ ఉక్కు ఇంజనీర్లను గురించి నేషనల్ స్టీల్ కార్పొరేషన్ శాఖాపత్రికలో చాలా భాగము వినియోగించబడింది.

ఫోర్డు ఫౌండేషన్‌వారి గ్రాంటు ననుసరించి ప్రస్తుతం అమెరికాలో ఈ విభాగం 200 మంది ఇండియన్ ఉక్కు ఇంజనీర్లు ఉన్నత శిక్షణ పొందుతున్నారు.

ఈ సంచికలో ఇండియన్ ఇంజనీర్లను గురించి ప్రకటించబడిన సచిత్ర వ్యాసానికి నేషనల్ స్టీల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ అయిన థామస్ ఇ. మిల్సాప్ ఉపోద్ఘాతము వ్రాస్తూ, దానిలో యిలా పేర్కొన్నారు:

"ఏ రెండు దేశాలమధ్యనైనా వాటి ప్రజలు వ్యక్తిగతంగా ఒకరి నొకరు చక్కగా అర్థం చేసుకొని, ఒకరివట్ల ఒకరు గౌరవం కలిగిఉన్నప్పుడే ఆ రెండు దేశాలకు అత్యంత దృఢతర బంధాలు ఏర్పడగలవు."

నేషనల్ స్టీల్ కార్పొరేషన్ మాత్రమేకాక, స్వతంత్ర ప్రతిపత్తిగల స్టీల్ వర్కర్సు యూనియను కూడా భారతీయుల శిక్షణ కార్యక్రమంతో సంపూర్ణ సహకారము నెరపుతున్నదనీ, ఇండియాలో ఉక్కు పరిశ్రమాభివృద్ధికై ఈకార్యక్రమం తలపెట్టబడిందనీ ఆయన పేర్కొన్నారు.

పైన చెప్పిన 15 మంది ఇంజనీర్లు వాగానికి నాలుగు రోజులు ఫ్లాట్ఫారీలో స్వయంగా పని చేస్తూ, శిక్షణ పొందుతూ, ఒక రోజున పిట్స్‌బర్గులోని కార్నెగీ సాంకేతిక కళాశాలలో తరగతులకు హాజరవుతూ ఉంటారు.

ఈ ఇంజనీర్లలో ఇద్దరు సమస్త నరకులు లభించే ఒక అమెరికన్ "సూపర్ మార్కెట్" ను సందర్శిస్తున్నప్పుడు తీసిన ఫోటో ఈ పత్రిక ముఖచిత్రంగా ప్రచురించబడింది. వీరు యిక్కడ తమ బసకు తీసుకుపోవడానికి ఆహార పదార్థాలు కొంటూఉండగా తీసిన చిత్రం అది.

పత్రికలో యీ ఇంజనీర్లను గురించి ప్రచురించబడిన కొన్ని చిత్రాలు ఇవి: ఓపెన్ హార్త్ డిపార్టుమెంటులో పని చేస్తుండగా తీసిన చిత్రం, పవర్ హౌస్‌లో కంట్రోలు బోర్డు వద్ద ప్లాను పరిశీలిస్తుండగా తీసిన చిత్రం, కోక్ ప్లాంట్‌ను పరిశీలిస్తుండగా తీసిన చిత్రం, కార్నెగీ సాంకేతిక కళాశాలలో ఒక తరగతిలో వారి గురువులతో సహా ఉండగా తీసిన చిత్రం.

కార్నెగీ సాంకేతిక కళాశాలలో ఉక్కు శిక్షణ కార్యక్రమానికి నాయకత్వం వహించిన డబ్లు. ఎఫ్. రిచర్డ్స్ ఇండియాలో మొత్తం 27 సంవత్సరాల కాలంఉన్నారు.



దేశంలో మొదటి జాతీయ పరిశోధనాలయాన్ని స్థాపించి యిప్పటికి దాదాపు దశాబ్దమైంది. నిర్మాణం, సజ్జీకరణం పూర్తి అయిన తర్వాత, పరిశోధనాలయాలు జాతీయాభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేసే పరిశోధనలకు పూనుకున్నాయి. న్యూఢిల్లీలోని జాతీయ భౌతిక పరిశోధనాలయంలోని "టాబ్లెటింగు ప్రెస్సు" ఇది.

కావలెను

ఈ క్రింది స్థలములలో గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజెంట్లు కావలెను. పోస్టు ద్వారా గాని రైలు ద్వారా గాని R. T. D. బస్సు ద్వారా గాని పార్సిళ్లు పంపుటకు యేర్పాటుచేయబడును. కోరువారు ఏజెన్సీ నియమములకొరకు వెంటనే వ్రాయగలరు.

1. పర్గి. 2. కొడంగల్. 3. ఇబ్రాహీంపటమ్. 4. సదాశివపేట. 5. జోగిపేట. 6. జహీరాబాద్ 7. నేలకొండపల్లి. 8. కోదాడ్. 9. పలుజూర్ నగరు. 10. మిర్యాలగూడ. 11. వైరా. 12. మధిర. 13. డోర్నకల్. 14. మహబూబాబాద్. 15. ఘనపురం. 16. పర్కాల్. 17. పలుజూరా 18. మానకొండూర్ బాద్. 19. దేవరకదిర. 20. నారాయణపేట. 21. ముఖ్తల్. 22. బోధన్. 23. సిర్పూర్ కాగజ్‌నగర్. 24. నాగర్ కర్నూల్ 25. అచ్చంపేట. 26. గద్వాల్. 27. కర్నూల్. 28. భాన్స్‌వాడ. 29. ఆర్ మూర్. 30. బెల్లంపల్లి 31. మెట్‌పల్లి. 32. మోర్తాడ్. 33. [illegible] 34. సిర్ సిల్లా. 35. పెద్దపల్లి.

గో. ప. మే.

కోల్‌సైట్ మితవ్యయ వంట చె[illegible]

KOLSITE Economy Fu[illegible]

రీజనల్ రిసెర్చ్ లేబొరేటరీ
ఉప్పల్ రోడ్ హైదరాబాద్
స్టాకిస్టులవట్టికి దళభాగస్తుడ హాండగలరు.

A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి [illegible]
మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు [illegible]
వెంటనే వ్రాయండి.
ఏసియన్ బైసికిల్ కాంపోనెంట్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు
161, యరవాడ- పూనా.

ఆకర్షణీయమైన కమిషన్

పద్ధతిమీద 1959 సం॥ మా అందమైన బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు స్వీకరించుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు వ్రాయండి.
Hindusthan Art Engraving Co; P. Ltd.
P. O. Box No. 10832
Calcutta- 9.



సాధారణ ప్రణాళిక :

సమసమాజ నిర్మాణంలో గ్రంథాలయముల పాత్ర

శ్రీ పల్లెర్ల జానకిరామశర్మ

ప్రజల సర్వతోముఖాభివృద్ధి కలిగించు గ్రంథాలయములు ఈనాడు గ్రంథములు, పత్రికలు, పాఠకులకందజేయుటతో తమ కర్తవ్యము పూర్తియైనట్లు భావించుచున్నది. కొన్ని గ్రంథాలయములు వయోజన విద్యావ్యాప్తికై కృషి చేయుచున్నవి. పట్టణములందు గల గ్రంథాలయములు అప్పుడప్పుడు సాహిత్య సమావేశములు, కవి సమ్మేళనములు, పండిత సన్మానముల చేయుచున్నవి ఈ గ్రంథాలయముల గత చరిత్ర గమనించిన ఒకనాడు భారతదేశ గ్రంథాలయములు మానవాభ్యుదయమునకై దేవతా సన్నిధిలో సర్వ కళలకు నిలయములై మత ప్రాతిపదికపై ఉత్తమ సమాజ వ్యవస్థను నిర్మించు దేవాలయములుగా వెలసినవి. ఈనాటి దేవాలయమే నాటి గ్రంథాలయము. సమాజ వ్యవస్థను సంస్కరించుటకు సాధనభూతములగు గ్రంథాలయములు సామాన్య ప్రజానీకమును ఆకర్షించకపోవటమును మనము గమనించుచున్నాము. ప్రస్తుత మన సమాజ వ్యవస్థలో రాజకీయ పార్టీల వాతావరణము నింపబడి స్వార్థము, పదవీ వ్యామోహము, ముతాతత్వము పెచ్చుపెరుగుటచే ప్రజలు, ప్రజా సంస్థలలోని వ్యక్తులు తమ కర్తవ్యములు మరచిపోవుచున్నారు. ఈస్థితిలో గ్రంథాలయములుకూడా తమ ప్రధాన లక్ష్యమునకు దూరమగుచున్నవి. తెలంగాణములో రాజకీయ చైతన్యము కలుగుటకు యీ గ్రంథాలయములే మూల కారణములు కావున గ్రంథాలయములు ప్రస్తుతము చేయవలసిన కృషి [illegible] కలదు. భారతీయ [illegible]కి అనుగుణంగా జాతీ[illegible]యమును సాధించుటకు [illegible]హిత సమాజమును [illegible]త్విక కృషి సలిపి, జనులలో నిర్మాణాత్మక సమ్యక్ దృక్పథాన్ని, (Tru[illegible]) [illegible]ను కలిగించు సర్వ[illegible] దృష్టిపథమున [illegible]నే టి రాష్ట్ర[illegible] సిద్ధ[illegible] కావున గ్రంథా[illegible]భివృద్ధిలోనున్న నవ [illegible] కార్యక్రమ ప్రణాళికను [illegible]లరు.

(1) [illegible]యి జనసంఖ్య గల ప్రతి [illegible]మములో గ్రంథాలయము [illegible]పంచబడి గ్రామీణుల సర్వ[illegible]ముఖాభివృద్ధికై కృషి చేయ[illegible]యును.

(2) [illegible] గ్రామములోని ప్రతి గృహ[illegible]మును సంవత్సరమునకు ఒక[illegible]సారి సభ్యత్వ రుసుము [illegible]ంచి గ్రంథాలయ సభ్యులుగా [illegible]ము గ్రంథాలయ నిర్వాహకులు [illegible]ంచవలెను.

(3) [illegible] ప్రతి గ్రంథాలయం వయో[illegible]తశాలను నెలకొల్పి వయోజ[illegible] నిరక్షరాస్యతను నిర్మూలించ[illegible]

(4) [illegible]మునకు రెండు వర్యా[illegible]యోజనుల సమావేశ[illegible]యములపై ఉపన్యా[illegible]రాలో విజ్ఞానము [illegible]

(5) [illegible]ంథాలయము తన [illegible] పరిసర గ్రామము[illegible]లబాలికలలో విజ్ఞా[illegible]ణ కలిగించుటకై [illegible]చి వారిమాన[illegible] కార్యక్ర[illegible]

(6) [illegible]ల విద్యా[illegible] గ్రంథాల[illegible]గ్యావాద[illegible]

క ము [illegible]

(7) [illegible]

(8) [illegible]

(9) [illegible]

(10) [illegible]

(11) [illegible]

(12) [illegible]

(13) [illegible]

(14) [illegible]

(15) [illegible]

(16) [illegible]

(17) [illegible]

(18) [illegible]

(19) [illegible]

(20) [illegible]

(21) [illegible]

(22) [illegible]

(23) [illegible]

(24) [illegible]

(25) [illegible]

(26) [illegible]

(27) [illegible]

(28) [illegible]

(29) [illegible]

(30) [illegible]

(31) [illegible]

(CIMA)

వాస్తవిక చిత్ర నిర్మాణంలో :

హాలీవుడ్‌ని అధిగమించిన జపాన్, ఇండియాలు

"కొండల్ రెడ్డి"

చలనచిత్ర పరిశ్రమకు పుట్టిల్లు హాలీవుడ్ అన్న సంగతి సర్వ విదితమే. లాస్ ఏంజల్స్ అనే నగరానికి కొద్దిదూరంలో సువిశాలమైన ప్రదేశాన పెద్దపెద్ద స్టూడియోల్లో, ఆధునిక పరికరాలతో వీరు నిర్మించే చిత్రాలు, ఒక అమెరికాలోనేగాక వ్యాపారరీత్యా ప్రపంచ మార్కెట్‌లో దిగ్విజయయాత్ర సాగిస్తున్నాయి, నేటికి 30 సంవత్సరాలనుండి- ముప్పయి సంవత్సరాల సుదీర్ఘ చరిత్రను సింహావలోకనంజేసినట్లయితే వీరి చిత్రాల స్థాయి ప్రస్తుతం వీరికి కొంతమందిజేసే పబ్లిసిటీలో రెండవవంతుకూడా లేదు అనాలి. సాంకేతికంగా పురోగమించాడనటంలో సందేహం లేదుగాని. సమస్యాత్మకమైనచక్కని చిత్రాలు తీయుటలో తిరోగమనమే జరుగుతుందనటంలో మాత్రం సత్యం ఉంది. ప్రతి సంవత్సరం కొన్నివందల చిత్రాలు విడుదల జేస్తున్నారు. ప్రతి చిత్రం పొడుగూత అతిశయోక్తిగా ప్రేమ, శారీరకాకర్షణ నేరం- ఇవిగల నవ్వించేశాలు తప్ప, వాస్తవిక జీవితాన్ని చిత్రించే చిత్రాలు ఏ ఒకటి రెండే మాత్రమే కనిపిస్తాయి. వందల సంఖ్యలో చిత్రనిర్మాణం జరుగుతున్నప్పుడు కనీసం పదుల సంఖ్యలోనైనా ప్రయోజనాత్మకమైన చిత్రాలు రావాలి, కాని అదేమీలేకుండా, తెరపై ఇద్దరు పురుషులు తారసిల్లారంటే గుద్దులాట, స్త్రీ, పురుషుడు కలిస్తే ముద్దులాట." ఈ రెండే తప్ప వీరి ప్రతిచిత్రంలో మనకు ప్రత్యేకంగా కనిపించేదేమీ లేదనాలి.

అగ్రరాజ్యాల్లో అమెరికాకు మించిన భాగ్యవంతమైన దేశం మరోటిలేదని, అక్కడ ప్రతివాడు లక్షాధికారని వాడుక. మామూలువాడే మిలియనేరు అయినప్పుడు, చిత్రనిర్మాతల సంగతి వేరే చెప్పనవసరం లేదనుకుంటాను. "నీరుపల్లమెరుగునన్నట్లు" యీనిర్మాతలు ఎంతసేపూ వ్యాపారదృష్ట్యా చిత్రాలు నిర్మించి, అధిక లాభం ఆర్జించాలనేచూస్తున్నారుగానితళాత్మకమైన చిత్రాలుతీసి తమ తమ సంస్థ పేరు పరిశ్రమలో చిరస్థాయి చేసుకోవాలన్న ఆలోచన వీరిలో శూన్యంగానే కనిపిస్తుంది.

చిత్రపరిశ్రమలో తమ సాంకేతికాభివృద్ధి, విప్లవం లేవదీసిందన్న అహం వీరిలో జలినిపోయి. టెక్నికలర్, గేవాకలర్, త్రీడి, సినెరమా. సినిమాస్కోప్, విస్టావిజన్ అంటూ నానారకాల సాంకేతికాభివృద్ధి నామాలతో చిత్రాలనునిర్మించి, నమ్మోహనాస్త్రాల వలె ప్రజలపై విసిరి అధికలాభం ఆర్జిస్తున్నారేగాని, అసాంకేతికాభివృద్ధి దోహదంతో చిత్రాల స్థాయి పెంచలేకపోతున్నారు.

సాటిదేశాల (జపాన్, ఇటలీ) చిత్రాలు చూస్తుంటే వీరి టెక్నికల్ అభివృద్ధి, అమాయకులైన ప్రజల నుంచి డబ్బులాగేటందుకు కనిపెట్టిన 'టెక్నికే'గాని వేరే ఏమీలేదని, ఈమధ్య ఆస్కార్ బహుమతి పొందిన వీరి చిత్రాలే నిరూపిస్తున్నాయి. పాతసారాయం క్రొత్తసీసాలో" అన్నట్టు, అదిమ కాలంలో నిర్మించిన ప్రేమకలాపాలు, సాహసగాథలు, యుద్ధాలు త్రిండికి మీదికి ఊపి ప్రదర్శిస్తున్నారేగాని మరేమీలేదు.

భారతదేశం ప్రస్తుతం సంధియుగంలో ఉంది. సంధియుగంలోవున్న ఏదేశ ప్రజలైనా మంచినీచెడునీ ఇదమిత్థంగా ఆలోచించలేని స్థితిలో ఉంటారు. యిది అయుగమహత్తు. కనుక మనభారతీయులు ముఖ్యంగా మన యువకతరం, మంచి చెడ్డల్ని ఆలోచించుటకు అశక్తులైపోయారు. సెక్సపీల్‌తో కూడుకున్న హాలీవుడ్ చిత్రాలు మనయువతరంపైనమోహనాస్త్రంలా పని జేస్తున్నాయనటంలో సత్యం లేకపోలేదు.

హద్దుపద్దులేకుండా హాలీవుడ్‌నుంచి దిగుమతి అయ్యేచిత్రాలలో కనిపించే, అర్ధనగ్న దృశ్యాలని జూచి, కనకవర్షం గురిపిస్తున్నారు, సనాతన ధర్మానికి మూలపురాట్టులైన మన భారత ప్రేక్షకులు. ఇందులోని కిటుకు గని పెట్టి సూక్ష్మగాహులైన మన నిర్మాతలుగూడా, మన సంఘసమాజ, సంస్కృతి ధర్మాలకు అతుకని పాతుకని ప్రేమకథను తీసుకొని, అర్ధనగ్న దృశ్యాలకు, రాక్ ఎన్ రోల్ సంగీత బాణీలని విచ్చలవిడిగా ప్రవేశబెట్టి అమాయకులైన యువతీయువకుల్లో లేనిసోని ఊహలు రేకెత్తించి, వారి భావిజీవిత నాశన కారకులౌతున్నారు.

నీటి బుడగల్లా తెరపై కనిపించే క్షణికావేశఘట్టాలని (తోటమాలికొడుకు తోటఅధికారి కూతురి) ప్రేమించి పెండ్లిచేసుకునేలాంటివి) జూచి "కొండకు వెంట్రుకనిగట్టి బాకినట్టు" తమ నిత్యజీవితంలోగూడా వాటిని ప్రాక్టికల్‌గా ప్రవేశబెట్టి, ఫలితం ట్రాజడీగా మారి పరాజితులై భగ్న వీణలు వాయిస్తూ బజార్లవెంట తిరిగే, నేటి యువతీయువకుల జూస్తూంటే, వీరిపై జాలి, నిర్మాతలపై కోపం రాకమానదు

వీటి పర్యవసానమే నేడు మనకు పత్రికల్లో కనిపించే అనుభవం లేని రచయితల ప్రేమసాహిత్యమంతా ఈ చిత్రాల ప్రభావం నేటి రచయితల (కొందరి)పై ఎలా పనిజేస్తుందో ప్రతి నిత్యం పత్రికల్లోని కథలు చదివే వారికి బాగాఅర్థమౌతుంది. సంఘాన్ని సంఘజీవుల్ని, ఈవిధంగా పెడమార్గం పట్టించే భారతీయ చిత్రాలకు వెన్నెముకగా పనిజేస్తున్న హాలీవుడ్ చిత్రాలనుసాధ్యమైనంతవతకుమనదేశంలో విడుదలకు నిషేధించాలని నా అభిప్రాయము. "పొరుగింటి పుల్లకూరరుచి"అనే తత్వంగల్గినవారు నా యీ అభిప్రాయంతో ఏకీభవించకపోవచ్చు. కాని ప్రస్తుతం చలనచిత్ర పరిశ్రమకు అగ్రస్థానం హాలీవుడ్ దనుట హాస్యాస్పదం.

హాలీవుడ్ చిత్రరంగంలో యింత వరకు క్లాసిక్ చిత్రాలనబడే రోమన్ హాలిడే, ఫ్రం హియర్ టు ఎటర్నిటి, రౌండ్ ది వరల్డ్ ఇన్ 80 డేస్ టు కాచ్ ఎథీఫ్, గాన్ విత్ ది విండ్ మొదలుకొని నేటి డిబోనింగ్ వుమన్, బ్రిడ్జి ఆన్ ది రివర్ క్వాయి వరకు సహజ విమర్శకదృష్టితో పరిశీలించి, జపాన్ వారు తీసిన 'యూకీపతనం" 'రాషోమూన్', ఇటలీవారు నిర్మించిన 'మిర్కిల్ ఇన్‌మిలాన్', 'బైస్కిల్ థీఫ్' కుపోల్చి చూచినట్లయితే నీటి దరిదాపుల్లోకికూడా వాటికివచ్చేఅర్హత లేదనిపిస్తుంది. ముఖ్యంగా అనాటి "రాషోమూన్" కు ఈనాటి "బ్రిడ్జ్ ఆన్ ది రివర్ క్వాయి" కు పోల్చితే స్క్రిప్టులోగాని, డైరెక్షన్‌లోగాని, ఫొటోగ్రఫీలోగాని అఖరుకు పాత్రిపోషణాభినయంలో గూడా 'రాషోమూన్' కు తీసిన 'గాడ్జిలా' చిత్రం టెక్నికల్‌గాగూడా హాలీవుడ్ వారిని మించిందని అమెరికా పత్రికలే ప్రకటించాయి.

హాలీవుడ్ చిత్రాలని అరాధించే వారు ఆత్మపరిశీలన జేసుకొని తిలకిస్తే దినదినం అచిత్రాల సంఖ్య పెరుగుతుందిగాని నాణ్యం పెరుగటం లేదని ఇట్టే తెలిసిపోతుంది. మన దేశంలో ఈమధ్య బాగా డబ్బుగడించుకున్న చిత్రాలు అంటే, బాక్సాఫీస్ హిట్ ఐనవి, బర్సాత్, ఆవారా, బహార్, లడ్కి, ఆజాద్, అనార్కలి, నాస్తిక్, నాగిన్, సి.ఐ.డి. మొదలుకొని తుమ్‌సా నహీదేఖా వరకు ఈ చిత్రాలన్నిటిని విమర్శక దృష్టితోజూస్తే యివి కేవలం వినోదం కోసం, అతిశయోక్తంగా చిత్రింతిన చిత్రాలు. వీటిలో పుష్కలంగా డ్యాన్సులు, పాటలు. దొంగతనాలు రోమాన్సుతప్ప ప్రత్యేకతేమీ లేదు ఈ కోవకు జెందిన వేమన తెలుగులోని 'బాలరాజు, కీలుగుఱ్ఱం, పాతాళభైరవి మొదలు కొని నేటి సువర్ణసుందరి వరకు, ఇవి కేవలం కాశీమజిలీ కథలుగూడా.

బిరాజీ బహూ, దోబిగాజమీన్, జాగృతి, జాగ్రేరహో, బూట్‌పాలిష్, ప్యాసా, హంపంచివిక్ డాల్కి మొదలుకొని ముసాఫిర్, దోఆంఖే బారాహాత్ వరకు, తెలుగులో పావుకారు, మల్లీశ్వరి మొదలుకొని తోడికోడళ్ళు, రోజులు మారాయి వరకు, ఈ చిత్రాలలో పైచిత్రాలని పోల్చిచూస్తే, పైచిత్రాలు ఎందుకూ పనికిరానిచెత్తచిత్రాలక్రిందజమ. కాని డబ్బు ఎక్కువగడించుకున్నవిమాత్రం పైచిత్రాలే. యీ చిత్రాలు బాగున్నాయంటూ పొగుడుతూ, ప్రశంసిస్తూ, పైచిత్రాలకు డబ్బుముట్టజెప్పతూ క్రింద నూచించిన చిత్రాలకు కేవలం ప్రశంసలే ముట్టజెప్పటలోని అర్థమేమిటంటే ఓ మిత్రుడంటాడు: "మనదేశంలో అధికసంఖ్య విద్యావిహీనులు విజ్ఞానశూన్యులు, పామరులు, కనుక వీరికి ఉత్తమ స్థాయి చిత్రాలు అర్థంగాక పైచిత్రాలని అధికంగా అరాధిస్తున్నారు. దీంతోనే మన దేశంయొక్క స్టాండర్డు (ప్రమాణం ఎక్కువదేశాల) అర్థమైపోతుంది. హాలీవుడ్‌వారికి"అని. అవును ఒప్పుకుంటాను. కాని ప్రతి మనిషి విజ్ఞాని, పండితుడు అనుకొనే అమెరికాలో గూడా, రోమన్ హాలిడే, ఫ్రమ్ హియర్‌టు ఎటర్నిటి, గాన్ విత్‌ద విండ్, బ్రిడ్జు ఆన్‌ది రివర్ క్వాయి వగైరా లాంటి వాస్తవిక చిత్రాలని మనమాదిరే పొగుడుతూ ప్రశంసిస్తూ ఆస్కార్ బహుమతి ఇచ్చి, కేవలం వినోదం కోసం అతిశయోక్తంగా త్రిలింగ్స్, అడ్వెంచర్స్, సెమిన్యూడ్ డాన్సెస్‌తో నిండి ఉన్న జానపద కథల్లాంటి చిత్రాలగు రోబ్, హెలెన్‌ఆఫ్‌ట్రాయ్, టెన్‌కమాండెంట్స్, కోవాడిస్, వగైరా వాటిని అధికజనం అరాధించి, అధిక డబ్బు ముట్టజెప్పి, బాక్స్ ఆఫీస్ హిట్‌గావించుటలోని భావం ఏమిటి?"అని పైమిత్రుని అడిగితే కండ్లు తేలవేశాడు. యిది సామాన్యుని ఊహకందని నగ్నసత్యం.

అమెరికాలో బాక్సాఫీస్ హిట్ అనబడేచిత్రాలని ఇండియాలో బాక్సాఫీస్ హిట్ అయిన చిత్రాలని పోల్చి చూస్తే, సాంకేతికంగతప్ప (అదిగూడ కొన్నిమాత్రమే) యీ రెండు దేశాల చిత్రాలు ఒకే మూసలో బోసితీసిన వస్తువుల్లాగే పోలివుంటాయి. అంటే అక్కడిప్రేక్షకాభిరుచి ఇక్కడి ప్రేక్షకాభిరుచికేమీ తీసిపోదు. కాబట్టి అక్కడ ఘనవిజయం పొందిన చిత్రాల తాలూకు కథలని, మన నిర్మాతలు కొద్ది మార్పుతో అనుకరిస్తూ నిర్మించిన చిత్రాలనే విరగబడి చూస్తున్నారు మన ప్రేక్షకులు"

ఈ నగ్నసత్యాన్ని హాలీవుడ్ చిత్రాలని అరాధించే ప్రేక్షకులు సాధ్యమైనంత త్వరలో గ్రహిస్తారని ఆశిస్తున్నాను.

నిజం చెప్పాలంటే, ఈ నాడు తక్కువసంఖ్యన నిర్మించేవారే మంచి చిత్రాలని నిర్మిస్తున్నారు. ఉదా॥కు ఇండియా, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్ వగైరా.

మనదేశంలో చిత్ర పరిశ్రమకు పట్టుగొమ్మల్లాంటివి మూడే ప్రదేశాలున్నాయి. బొంబాయి, మద్రాసు, కలకత్తా. ప్రస్తుతం పూనా, బెంగుళూరు, హైదరాబాదులలోగూడా స్టూడియోలు నిర్మించారుగాని ఇంకా అక్కడినుంచి చిత్రాలు విడుదలకాలేదు. బొంబాయి, మద్రాసుల నుంచి అధిక సంఖ్యలో చిత్రాలు విడుదలఅవుతున్నాయేగాని, ఆ సంఖ్యకుదగ్గ మంచి చిత్రాలు రావటంలేదు. "బొంబాయివారు హాలీవుడ్‌ని అనుకరిస్తే, మద్రాసువారు బొంబాయిని అనుకరిస్తున్నారు." కాబట్టి ఇండియా హాలీవుడ్ బొంబాయి అంటే, ఆంధ్ర హాలీవుడ్ మద్రాసు అంటున్నారు కొందరు చిత్రవిమర్శకులు.

అభ్యుదయ కథావస్తువులవైపు ప్రయోజనాత్మక ఇతివృత్తాల వైపు మొగ్గుతూ నవవాస్తవిక శైలిలో నిర్మించేవారు ఒకవంగరాష్ట్రీయులే అనుటలో సందేహంలేదు, కలకత్తా చిత్ర నిర్మాతల్ని ఇండియాతాగాక. ప్రపంచ చిత్ర నిర్మాతలతో పోలిస్తే వారికి న్యాయం చేకూర్చినవాండ్ల మౌతాము. ఒక్కన్యూయార్కియేటర్స్‌వారు నిర్మించిన సహజ వాస్తవిక చిత్రాల సంఖ్యని, ప్రపంచంలో ఇంతవరకు ఏఒక్క సంస్థగూడా మించలేదనటం నిజాన్ని దాచటమేగాని మరేమీలేదు. వీరు నిర్మించిన ప్రతి చిత్రం కళాఖండమే. కానిదురదృష్టవశాత్తుప్రస్తుతం ఈ సంస్థనుంచి చిత్రాలు హిందీలో వస్తలేవు. ఈ సంస్థలో పనిజేసిన 'దో బీగా జమీన్' తపత్ సిన్హగారి 'కాబూలివాల' చలనచిత్ర రంగంలో నూతనాధ్యాయాన్ని ప్రవేశబెట్టాయి. నేడా ప్రవేశాన్ని పుంజుకున్నవి, సత్యజిత్‌రాయ్‌గారి 'పథేర్‌పాంచాలి' అపరాజిత, స్వతహాగా సత్యజిత్‌రాయ్ గొప్ప కళాకారులు. కాబట్టే వీరి యీ రెండు చిత్రాలు భారతదేశంలోనేగాక ప్రపంచ చలనచిత్ర రంగం రంగే మార్చాయి. ముఖ్యంగా 'పథేర్ పాంచాలి'లో వీరి దక్షత దక్షత, అందులో 'అపు' పాత్రద్వారా చిత్రించిన ప్రతివాని మదిలో చిరస్థాయిగా నిల్చిపోతుంది. వీరి చిత్రాలలోని ప్రతి ప్రేమలోని వాస్తవికతని, జీవన్మత్యాన్నిగూర్చి ప్రపంచ పత్రికలే వేనోళ్ళ పొగిడినాయి. అఖరుకు అమెరికాలోని ఓ పేరుగాంచిన సాహిత్య సంస్థవారు, 'పథేర్ పాంచాలి' ప్రింటుని కొని తమ లైబ్రరీలో భద్రపరిచారంటే, వీరిగురించి మనమెంత పొగిడినా తక్కువగానే ఉంటుంది. కాబట్టి చిత్రనిర్మాణ కీలక విషయాలను తెలుసుకోగోరుతూ హాలీవుడ్ వెళ్ళాలని తహతహలాడేవారు, హాలీవుడ్ వెళ్ళి నేర్చుకునేదేమీలేదని "దేరీజ్ నోబిజినెస్ లైక్ షోబిజినెస్" తప్పనిజంగా వాస్తవిక శైలిలో చిత్రాలు నిర్మించదలచినవారు జపాన్, ఇటలీ, మరియు మనదేశంలోనే ఉన్న కలకత్తా వెళ్ళితే చాలని నా అభిప్రాయం. ఈ మధ్య మన తెలుగు చిత్ర దర్శక, నిర్మాత, స్టూడియో అధికారియగు భరణి రామకృష్ణ, వాస్తవిక చిత్రనిర్మాణం కష్టనిష్ఠురాలగురించి తెలుసుకునేందుకుగాను జపాన్ వెళ్ళారని తెలుస్తుంది. వారు తిరుగొచ్చాక నిర్మించిన చిత్రాలు ఐహుశా తెలుగు చిత్రరంగములోనేగాక, భారత చలనచిత్ర రంగంలోనే సంచలనం లేవదీస్తాయని అనుకుంటున్నాను.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

6-7-1958 అదివారమునుంచి 12-7-1958 శనివారము వరకు

గ్రహగతి :- మీనములో 10 వరకు కుజుడు - మేషములో కేతువు 11 నుంచి కుజుడు - వృషభములో శుక్రుడు - మిధునములో రవి-కర్కాటకములో బుధుడు - కన్యలో గురుడు - తులలో రాహువు-వృశ్చికములో శని-కుంభ, మీన, మేష, వృషభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. అదృష్ట లక్షణములున్నవి. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని భీతి ద్విగుణీకృతముగా ఉంటుంది. దుఃఖము కూడా ద్విగుణీకృతముగానే ఉంటుంది. 10 వరకు సంతాపము 11 నుంచి ఖేదము. అశ్విని- మహామహులమైత్రి. 9 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ. ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. భరణి-స్వాధికారాభివృద్ధి, 9 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము. 10 ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు కృత్తిక - ప్రయత్నముతో కార్యసాధనము. 6 ఇష్టమిత్రగోష్ఠి, వింత వార్తలను వినుట. 10 బంధుదర్శనము, శుభవార్తాప్రసంగము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి మృగశిర, 1,2 పా.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. సంపద్యోగము ఎడతెగకుండా ఉంటుంది. కాని విడువని వ్యయము, దండుగలు, భయము, క్లేశము మోపుఅవుతవి. 10 వరకు జయము 11నుంచి సంతాపము. రేవతీ ముంది. రోహిణి - ఆకస్మిక ధనవ్యయము. 6 బంధుదర్శనము, ధనవ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్రగోష్ఠి, అరణ్య వస్తుప్రాప్తి. 11 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ సల్లాపము. మృగశిర - విచిత్ర వస్త్రలాభము. 6 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 7 ఇష్టమిత్రగోష్ఠి, కౌముదింత. 11 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. విశ్వర్యయోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని, స్థానచలనము, విడువని వ్యయము సంభవించగలవు. 10 వరకు ధననాశము 11 నుంచి జయము. 7, 8, 9 తేదీలు ముంచివి. ఆర్ద్ర - రాజకీయ వ్యవహారభీతి. 7 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 12 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము. పునర్వసు-రాజకీయ వ్యవహారాటంకము. 7 బంధుదర్శనము ధనలాభము. 8 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 12 బంధుదర్శనము, సంగీత సరస సల్లాపములు.

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది నిర్బంధపరిస్థితి, పీడ, ఆపద, కలహము, విడువని వ్యయము సంభవించగలవు ఇట్లున్నా సంతోషము అవిచ్ఛిన్నముగాఉంటుంది. 10వరకు దుబారా ఖర్చులు 11 నుంచి ధనష్టము. 10, 11 తేదీలు ముంచివి. పుష్యమి - రాజకీయ వ్యవహారజయము. 8 బంధుదర్శనం, అప్రియవార్తాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. ఆశ్లేష-రాజకీయవ్యవహార జయము. 8 బంధుదర్శనము, మనోవైకల్యము 9 ఇష్టమిత్రగోష్ఠి, తొందర మాటలు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము ఒక పాలు - అనారోగ్యము రెండుపాళ్ళు ఉండగలదు. కలహము, అపమానము సంప్రాప్తమవుతవి. 10 వరకు భీతి 11 నుంచి వ్యయము. 6, 12 తేదీలు ముంచివి. మఘ - మిత్రజన సహాయము. 9బంధుదర్శనము, పుణ్యకర్మాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, అనవసర ప్రసంగములు. పుబ్బ - సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 9 బంధుదర్శనము, చంచలమనస్సు 10 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము ఉత్తర- స్వప్రజ్ఞాకార్యాలోచనము. 6 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము. 10 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము.

కన్య :

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త 1,2 పాదములు.

ఈవారం ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. స్త్రీ లాభము ఒనగూడుతుంది. సంపద్యోగము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, త్రివ్వట, హాని సంప్రాప్తమవుతవి. 10వరకు కలహ పాబల్యము 11నుంచి భీతి. 6, 7, 8, 9 తేదీలు ముంచివి. హస్త - పంచకులైన మిత్రులవల్ల మోసము. 6 బంధుదర్శనము, ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి కార్యము. 11 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ. చిత్త-ఆత్మబంధువైషమ్యం. 6 బంధుదర్శనము, ధనలాభము. 7 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాదరణము. 11 బంధుదర్శనము, నాట్యదర్శనము.

తులః

చిత్త 3,4 పాదములు,

స్వాతి, విశాఖ 1,2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. దరిద్రదశ, దుఃఖము, హాని, ముప్పిరిగొన్న భయము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా శత్రువులు నశించిపోతారు. 10 వరకు లాభము 11 నుంచి కలహము. 6, 12లుతప్ప మిగిలిన అన్ని తేదీలూ ముంచివి. స్వాతి - తీక్ష్ణకృత కార్యాలన్యాయము. 7 బంధుదర్శనము, ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి, తొందర పనులు. 12ఇష్టమిత్రగోష్ఠి, వినోదోద్రేకాసక్తి. విశాఖ - క్రయవిక్రయములక ధనలాభము. 7 బంధుదర్శనము ధనలాభము, 8 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము. 12 బంధుదర్శనము మధుర పదార్థ భక్షణము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము,

అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు. ఆపద, క్లేశము, కార్యవిఘ్నము, హాని సంభవించగలవు. 10 వరకు వైకల్యము 11నుంచి ఇనుమడించిన లాభము. 10, 11, 12 తేదీలు ముంచివి. అనూరాధ-నూతన వ్యాపార ప్రయత్నము 8 బంధుదర్శనము, అధికవ్యయము. ఇష్టమిత్రగోష్ఠి, శుభకరమైన వస్త్రధారణ. జ్యేష్ఠ- యత్నకార్యదీక్ష 8 బంధుదర్శనము, అమితాహార భక్షణము. 9 ఇష్టమిత్రగోష్ఠికలసివచ్చినవనిచెడుట.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ధననాశము, శోకము, అనారోగ్యము ఇనుమడించిన క్లేశము సంప్రాప్తమవుతవి. 10 వరకు శత్రుభీతి. 11నుంచి వైకల్యము. 6, 12 తేదీలు ముంచివి. మూల - వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము 9 బంధుదర్శనము, అన్యకులజాలతో పరిచయము. ఇష్టమిత్రగోష్ఠి అతినిద్ర. పూర్వాషాఢ - నూతన కార్యనిర్మాణము. 9 బంధుదర్శనము కఠిన సంభాషణ ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవల్ల [illegible] ఉత్తరాషాఢ - మిత్ర[illegible] 6 ఇష్టమిత్ర[illegible] బంధుదర్శ[illegible]

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమైనష్టముతో అంతమవుతుంది లాభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటవి. శత్రువులు నశించిపోతారు. కాని వ్యసనము, హాని, విరోధము సంభవించగలవు. 10 వరకు ఇనుమడించిన లాభము 11 నుంచి శత్రుభీతి. 7,8,9 తేదీలు ముంచివి. శ్రవణం - నీచజన స్నేహము. 6 బంధుదర్శనము ధననిర్కచ్చి, ఇష్టమిత్రగోష్ఠి, ధనవ్యయము. 11 ఇష్టమిత్రగోష్ఠి, మృదుమధుర పదార్థ భక్షణము. ధనిష్ఠ-కించిద్ధన లాభము 6 బంధుదర్శనము, రాజవార్తాప్రసంగములు. ఇష్టమిత్రగోష్ఠి నిర్హేతుక శత్రుత్వము 11 బంధుదర్శనము, మతిమరుపు.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని వైరము, హాని, సంతాపము, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 10 వరకు వ్యయము 11 నుంచి లాభము. 10, 11 తేదీలు ముంచివి. 7శతభిషం- ప్రాణమిత్రవైషమ్యము. శబంధు దర్శనము పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 12 ఇష్టమిత్రగోష్

గొప్ప వేలము

ఈ వస్తు ప్రదర్శనావకాశమును పోనీయకండి.

హైదరాబాదులో శ్రీమంతుని కుటుంబము నుండి తేబడిన విలువగల వస్తువులు.

మూసా బిల్డింగ్ లో

(ఆబిడ్ రోడ్డులో) 1958 జూలై 6 వ తేదీ ఆదివారము

వేలం జరుపబడును.

వేలము వస్తువులు:— ప్రాచీన చైనా, ఇటలీ, చలువరాతి విగ్రహములు, ఇంగ్లీషు శాఖరకర, కట్లరీ "పింగాణి వస్తువులు" అద్దములు, ఇ. పి. వేరు, కట్ గ్లాసు వస్తువులు, అపూర్వమైన పీదరి వస్తువుల సముదాయము, ఇస్తంబల్ వస్తువులు, పర్షియా దేశపు చిత్రములు, మరియు ఆ రోజులలో వైస్రాయ్‌గారు, అవధ్ "అయోధ్య" రాజునకు వ్రాసిన లేఖలు, ఇంగ్లీషు రత్న కంబళ్లు, అతిప్రాచీన కాలమున చెక్కబడిన కట్టెపనులు, నాలుగు వేళ్ళేరు సీట్లు గల చైనీస్ సోఫాసెట్లు, ఇవిగాక యెన్నియో అత్యుత్తమ రకపు ఫర్నీచరు, డ్రాయింగు మరియు డైనింగు గదులకు తగిన వస్తువులు, పడక గదులకు మరియు కార్యాలయములకొరకు తగిన అత్యుత్తమ రకపు కర్రతో తయారైన వస్తువులు వేలము వేయబడును. మీ కోరికైన వస్తువులను యేరుకోవచ్చును.

"వస్తువులను దర్శింపవలయునే గాని, వర్ణింపతరముగాదు."

4 వ, జూలై 1958 తేది శుక్రవారము నుండి ప్రదర్శనము, దయచేసి యీ వేలములో పాల్గొన ప్రార్థన.

జె. మూసా అండ్ సన్స్

బోనఫైడ్ గవర్నమెంటు మరియు పబ్లిక్ ఆక్షనర్స్, బ్రాంచి మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెంబరు: 4849.

జూలై 11 శుక్రవారం నుండి విడుదల

ఇంపైన సంగీతముతో నిండిన అద్భుత అపరాధ పరిశోధ చిత్రము.

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *



తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్‌ఖోస్లా, నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్ (గెస్టాటిస్)

దర్శకత్వం: - కాళిదాస్

సంగీతం - హేమంత్‌కుమార్

ప్రభాత్ - హైద్రాబాద్.

(Trupix)

మహబూబ్‌నగర్ జిల్లాకు తుంగభద్రనుండి నీరు, విద్యుచ్ఛక్తి

పోలేపల్లిలో మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అభిభాషణ

జడ్చెర్ల, జూలై 5

జడ్చెర్లకు 8 మైళ్ళ దూరానగల పోలేపల్లిలో జూన్ 30వ తేదీనాడు విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ జె. వి. నరసింగరావు ప్రాథమిక పాఠశాల భవనమునకు ప్రారంభోత్సవ మొనర్చిరి.

తర్వాత శ్రీ కె. జనార్దన రెడ్డి (ఎం. ఎల్. ఏ) అధ్యక్షతన సభ జరుపబడెను. సభాధ్యక్షుడు విద్యా విషయమై, మరియు విద్యుచ్ఛక్తి విషయమై ప్రస్తావించి తెలంగాణ జిల్లాలలో మహబూబునగరుజిల్లా చాలా వెనుకబడియున్నదని దీని అభివృద్ధికై సత్వర చర్య గైకొనవలెనని ప్రభుత్వమును కోరిరి.

శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ త్వరలోనే మహబూబు నగరు జిల్లాకు "తుంగభద్ర విద్యుచ్ఛక్తి"ని నీటిపారుదలను, సప్లయి చేయుటకు ప్రయత్న మొనర్తుమని చెప్పిరి. బాలబాలికలకు మిఠాయి, బహుమతులు పంచిపెట్టబడెను. గ్రామ పంచాయతీ కమిటీవారు శ్రీ నరసింగరావుకు సన్మానపత్రము సమర్పించిరి. రైతులు గండిపడ్డ చెరువుల మరమ్మతు విషయమై విన్నపమొనర్చుకొనిరి. సభకు హాజరయిన అధికార అనధికారులకు రైతులకు శ్రీ రఘునాథరెడ్డి దేశముఖ్ విందుజరిపిరి.

[మా. వి.]

నిజామాబాద్‌లో ఇంకా నీటికొరత

నిజామాబాద్, జూలై 5

నిజామాబాద్ జిల్లా చుట్టుపట్ల - ఇతర జిల్లాల్లో తగినంతగా వర్షం పడుతున్నప్పటికీ నిజామాబాద్ జిల్లాలో మాత్రం వర్షంలేక ఇటు వ్రాగే నీటికి అటు పైరు నీటికి కరువుగానే ఉంది.

మంచెప్ప చెరువులో నీరు లేనందున నిజామాబాద్ మున్సిపాల్టీవారు నీటి సప్లయిని రెండు గంటలపాటు తగ్గించారు.

నిజామాబాద్‌లో నీటిసప్లయికిగాను కేంద్రం 2 లక్షల రూపాయల్ని కేటాయించిందనీ మంచెప్ప నీటిచెరువు కెపాసిటీ రోజుకు 720000 గ్యాలన్‌లనీ కాని నిజామాబాద్ పౌరులకు రోజుకు 14 లక్షల గ్యాలన్ లు అవసరమనీ టౌన్ మున్సిపాల్టీ అధ్యక్షుడు శ్రీ ఎ. కిషన్‌దాస్ చెప్పారు.

వచ్చేయేడు నీటిసప్లయి విస్తరణ స్కీము చేపట్టబడగలదనిఆయనన్నారు.

(ఎ. ఎన్. ఎస్)

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

సోమవారం, జూలై 7

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 టి. హుస్సేన్: ఖయాల్ 7-30 ఎస్. నరహరి: తబ్లా ఝుప్ తాళ్ 7-45 క-వా, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 ఎస్. నరహరి: తబ్లా విక్రమ్‌తాళ్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ (భ), 12-50 మ-వా, 1-00 వాద్య సంగీత్ (భ), 1-10 గానలహరి (భ), 1-50 తె-వా, 2-00 వాద్య సంగీతము 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాలలకు 3-30 సంగీత సుధ (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, విశేషాలేటిటి? అభ్యుదయ గేయము భూదాన యజ్ఞము: మూలస్వరూపము, తత్వము ప్రసంగము చేయంగల విన్నపములు లాభసాటి వ్యవసాయము: నీటి పారుదల ప్రసంగము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, ఊడుపులు రూపకము 7-30 'లోక శ్రమణము' సమీక్ష 7-40 చిత్తగించవలెను శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 ద్వారం నరసింగరావు, ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్ యుగళము (విజయవాడనుండి కిలే) 9-00 అం-వా, 9-15ఉ-వా 9-30 సుగమ్ సంగీత్ (భ), 9-45 టి. హుస్సేన్: ఖయాల్ 10-00 ఎస్. నరహరి: తబ్లా తీన్‌తాళ్ 10-15 టి. హుస్సేన్: ఖయాల్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని తూము నరసింహదాసు కీర్తనలు, నిలయ విద్వాంసులు 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్‌నుండి కిలే 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్‌సంగీత్ (భ), 1-30 శాస్త్రీయ వాద్యసంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 ఉన్నత పాఠశాలలకు 2-50 వయొలిన్: నిలయ విద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు వాఙ్మయాభివృద్ధి: పురాణములు ప్రసంగము బృందగానము 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 లోక శ్రమణము సమీక్ష (హైద్రాబాద్‌నుండి కిలే) 7-40 విరామ సంగీతము (భ), 7-45 ద్వారం నరసింగరావు, ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్ యుగళము కోలంక వెంకటరాజు, మృదంగం 9-00 అం-వా, 9-15 గ్లాస్ టెక్నాలజీ ఇండియా-విదేశాలు-వి. జానకి రామారావు ఆంగ్ల ప్రసంగం 9-30 ఫిల్మ్ గీతాలు (భ), 9-45 హనుమత్సందేశము హరికథా కాలక్షేపము అమ్ముల విశ్వనాథ భాగవతర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కేంద్ర విదేశ విద్యార్థి వేతనాల పథకం

న్యూఢిల్లీ, జూలై 5

1958-59 వ సంవత్సరపు కేంద్ర విదేశ విద్యార్థి వేతనాల పథకంక్రింద విదేశాలలో అధ్యయనం నిమిత్తం 24 మంది అభ్యర్థులు ఎంచుకొనబడినట్లు, విద్యా మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటనచేసింది. ఈ 24 మంది అభ్యర్థులలో శ్రీ జిల్లెల్ల శివరామ కృష్ణరావు (ఆంధ్ర విశ్వవిద్యాలయం, భూగర్భ శాస్త్రం). శ్రీ బల్లాప్రగడ వెంకట రత్నం (రాజస్థాన్ ప్రభుత్వం) వృక్ష శాస్త్రం మొదలైనవారు ఉన్నారు.

కేంద్ర విదేశ విద్యార్థి వేతనాల పథకం క్రింద అధ్యాపకులకు విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడతాయి. అధ్యాపకులకు విదేశాలలో ఉన్నత శిక్షణకు అవకాశం కల్పించి దేశంలో విద్యా బోధనా ప్రమాణాలను పెంపొందించడమే ఈ పథకం లక్ష్యం.

హైద్రాబాద్ నగర దళిత జాతీయ సంఘం అధ్యక్షులు శ్రీ వి. యం. రాజ్ శ్రీ వి. రామదాసును కార్యదర్శిగా స్వర్గీయ శ్రీ పి. దేవదాసు స్థానే నియమించారు.

త్వరలో కృశ్చేవ్ పెకింగ్ పర్యటన

యుగోస్లావియాపట్లసమీక్షిత విధానాన్ని ఆలోచించడానికి

బెర్లిన్, జూలై 5

చైనా అధ్యక్షుడు మావో సేటుంగ్‌తో కొన్ని ప్రధాన విషయాలను చర్చించే నిమిత్తం సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ పెకింగ్‌కు వెళ్ళనున్నాడని తూర్పు బెర్లిన్‌లో వదంతిగా ఉంది.

ప్రస్తుతం కమ్యూనిస్టు ఉద్యమానికి గొడ్డలి పెట్టుగా పరిణమిస్తున్నదని కృశ్చేవ్ తలపోస్తున్న "పరిశీలనావాదం" (యుగోస్లావియా పద్ధతి) ఎలా అణచబడాలా అన్న విషయంలో చైనా-రష్యాల సంయుక్త కృషిని గురించి ఆలోచించేందుకే కృశ్చేవ్ పెకింగ్ పర్యటన ఉద్దేశింపబడుతున్నట్లు తెలుస్తున్నది.

కృశ్చేవ్ యిదివరలో అప్పటి ప్రధాని బుల్గానిన్ ప్రథమ ఉపాధ్యక్షుడు అనస్టాస్ మికోయాన్‌లతో 1954 (సెప్టెం-అక్టో)లో చైనా పర్యటన జరిపి ఉన్నాడు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో శిఖరాగ్ర సమావేశం విషయమై కూడా చైనా- రష్యాలు ఒకే పద్ధతిని అవలంబించాలని కృశ్చేవ్ యీ సందర్భంగా మావ్ సేటుంగ్‌ను కోరగలడట.

సైప్రస్‌కు సమితి పరిశీలకుల ఆవశ్యకత

గ్రీకులపై ఘోరాలు జరుగుతున్నాయని అభ్యర్థన

లండన్, జూలై 5

సైప్రస్ సమస్య పరిష్కారానికి బ్రిటన్ సూచించిన విభజన పథకాన్ని గూర్చి ప్రాథమిక చర్చలను రోంలో గాని జెనీవాలోగాని జరుపాలని గ్రీసు, టర్కీ, బ్రిటన్‌లు యీ చర్చలలో పాల్గొనాలని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ గత జూన్ 10 న గ్రీసు, టర్కీ ప్రధానులకు వ్రాసిన లేఖల్లో పేర్కొన్నట్లు నేడు వెల్లడింపబడింది.

సైప్రస్ సమస్య తీవ్రతను గుర్తిస్తూ యీ సమస్య పరిష్కారం కాకపోతే అందరకూ ప్రమాదమేనని మాక్మిలన్ వ్రాశాడు. నాటో సభ్య రాజ్యాల మధ్యనే సైప్రస్ విషయంలో అభిప్రాయ భేదాలేర్పడి స్నేహబంధాలు తెడిసిపోవడం మంచిది కాదనీ కాబట్టి నాటో స్నేహబంధంవల్ల సైప్రస్ సమస్య సౌహార్ద పూర్వకంగా పరిష్కారమైందని అందరికీ చూపాలనీ పేర్కొంటూ మాక్మిలన్ త్రైపాక్షిక చర్చలను సూచించాడు.

ఆర్చిబిషప్ మకారియస్ అభిప్రాయం

గ్రీకు సైప్రియిట్ ప్రజలు తమ స్వయం నిర్ణయాధికారాన్ని ఎన్నడూ వదులుకోరని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు పరిస్థితుల్ని బట్టి పద్ధతులు మారవచ్చుననీ నేడు ఏథెన్స్‌లో ఒక విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు. గ్రీకు ప్రభుత్వం సైప్రస్ సమస్యకు తలపెట్టిన ఏ పరిష్కార మార్గమైనా ముఖ్యంగా సైప్రస్ ప్రజాభిమతానుకూలంగా ఉండాలని స్పష్టంచేసే ఉన్నదని మకారియస్ పేర్కొంటూ సైప్రస్ విభజన అమలు జరుపరాని విధానమనీ బలవంతాన అమలుజరిపితే అంతరంగికంగా క్లిష్ట సమస్యలేర్పడుతాయనీ తెలిపాడు.

అల్లకల్లోల స్థితి

సైప్రస్‌లో అల్లకల్లోల స్థితి ఏర్పడుతున్నదనీ బ్రిటిష్ అధికారుల సమక్షంలోనే గ్రీకుల్ని ఘోరంగా హత్య చేస్తున్నారనీ గ్రీకుల పావులు తగులబెట్టి వారిని ఇళ్ళనుండి వెడలగొడుతున్నారనీ కాగా యీ ఘోరాలను గూర్చి విచారించేందుకు ఒక పరిశీలకుల జట్టును పంపాల్సిందనీ కిట్సియం బిషప్ అంథిమోస్ నిన్న ఐక్యరాజ్య సమితిని అభ్యర్థించాడు.

ఎఱ్ఱాప్రెగ్గడ వర్ధంతి

పామర్రు, జులై 5

శ్రీ భారత సమితి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పామర్రులో శతధికోత్సుడగు ఎఱ్ఱాప్రెగ్గడ వర్ధంత్యుత్సవము జూన్ 27 వ తేదీన జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షతవహించారు. శ్రీ యుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, చాగంటి శరభసాళ్వం, తుర్లపాటి తిరుమలరావు ఎఱ్ఱాప్రెగ్గడ చేసిన భాషా సేవను గుఱించి ప్రసంగించారు.

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం అభినందనలు

రావెల, జులై 3

ఆంధ్రపితామహ, పద్మభూషణ, తెలంగాణా గ్రంథాలయోద్యమ నాయకులు శ్రీ మాడపాటి హనుమంతరావు ఆంధ్రప్రదేశ్ ఎగువ శాసనసభకు సభ్యులుగా ఎన్నికైనందుకు హృదయపూర్వకముగా గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం అభినందనలందజేస్తున్నట్లు కార్యదర్శి శ్రీ చుండూరు అప్పారావు వ్రాస్తున్నారు.

కూరగాయల ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి

కెంపటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, జూలై 5

120-శేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	50-0-0	58-8-0
నెంబర్లు కొ॥	56-8-0	60-0-0
సాంబర్లు కొ॥	66-0-0	69-0-0
ఘాకలు	33-0-0	41-0-0
వరంగల్ సాం॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	54-0-0	56-0-0
కందులు చిన్నవి	49-0-0	51-0-0
మినుములు		55-8-0
పెసగలు		46-0-0
బెల్లం	45-0-0	48-8-0
పెసర్లు కొత్తవి	67-0-0	68-8-0
తెల్లజొన్నలు	33-0-0	41-8-0
పచ్చజొన్నలు		
మిరపకాయలు	180-0-0	200-0-0
పసుపు		61-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	19-0-0
చింతపండు కొ॥	48-0-0	56.0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
కోథన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	67-0-0	69-8-0
చిన్నకందిపప్పు	65-0-0	67-0-0
పెసగపప్పు	55-0-0	56-0-0
పెసరపప్పు	87-0-0	89-0-0
మినుపపప్పు	73-0-0	74-0-0
లంకపిండి	55-0-0	56-0-0
అముదాలు		64-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	6-0-0	6-8-0
వెల్లిగడ్డ	6-0-0	9-0-0
పల్కు నూనె		16-0-0
ఆలుగడ్డలు		7-4-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వరంగల్లులో విద్యార్థులకు ప్రవేశాల నిరాకరణ

స్కూళ్ళలో చోటు ఉండడం లేదట

(స్వ.వి)

వరంగలు, జూలై 5

వరంగలు పట్టణంలోగల ప్రాథమిక విద్యార్థులకు ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలో ప్రవేశార్హత దొరకటంలేదని తెలుస్తున్నది. ముఖ్యంగా నాలుగు- అయిదు, ఆరవ తరగతులలో విద్యార్థులకు ప్రవేశార్హత లభించటంలేదు. పట్టణంలోని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలకు వెళ్ళినా, మావద్ద చోటులేదనో, రూంలేదనో, యిప్పటికే చాలామందిని ఆయాక్లాసులలో చేర్చుకున్నామనో సాకు పెట్టి విద్యార్థులను వెళ్ళగొట్టుతున్నారట.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యీమధ్య పదిమంది మెట్రిక్ విద్యార్థులకు ప్రవేశార్హతను ఇవ్వకుండా త్రిప్పి పంపారట. వారు వేరే స్కూలులో 9 వ తరగతి చదివి ఆస్కూలుకు 10 వ తరగతిలో చేరుటకు వచ్చినారట. పరీక్షపెట్టికూడా ప్రవేశార్హతను ప్రసాదించక పోవటం చాలా శోచనీయమని భావించబడుతున్నది.

జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి యీ విషయం తేబడినా యింతవరకు ఏవిధమైన చర్యలు తీసుకొనబడనట్లు తెల్పబడుతున్నది.

కావున ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రధానాధికారులు యీ విషయంలో తగిన శ్రద్ధ వైకొని వెంటనే ఆయా తరగతులలో చేరే విద్యార్థులకు ప్రవేశార్హత కలిగించాలని ప్రజలు అభ్యర్థించుతున్నారు.

దక్కన్ మానవసేవా సమితి

ఆధ్వర్యాన సికింద్రాబాద్ శ్రీ మహాకాళి దేవాలయంలో జాతర సందర్భంగా 8 వ తేదీ ఆదివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 వరకు సాత్త్విక పూజ జరుగుతుంది.

6వ సంయుక్త వారము

నేటి బాలురను భావి పౌరులుగా తయారుచేయుటలో బడిపంతుల పాత్రతను చిత్రించిన ఉత్తమగాథ

'బడిపంతులు'

ప్రభాత్ & అలంకార్

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేడు 2-30, 6-0. 9-30 గం॥

ఫోన్: 4543. ఫోన్: 6230.

మహంకాళి జాతరకు అలంకార్ టాకీస్‌లో నేడు 4 ఆటలు: 2-30, 6-0, 9-30 మరియు అర్ధరాత్రిఆట.

మరియు రేపు 3 ఆటలు: 2-30; 6-0 మరియు 9-30 గం॥

(BAHAR) చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

పసదైన 10 వసంయుక్త వారము

ఉత్తమసంగీతమయ చిత్రము.

అశోక్ పిక్చర్ వారి "రాగిణి"

తారాగణం: అశోక్‌కుమార్, కిశోర్‌కుమార్, పద్మిని, జలీన్.

సంగీతం: ఎ. పి. నయ్యర్. రచన & దర్శకత్వం: రఖేన్.

జమ్‌ఖుద్ మహల్ మిసర్వా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మహంకాళి జాతర సందర్భమున మినర్వాటాకీస్‌లో నేడు 4 ఆటలు;- 3-30, 6-30, 9-30 రాత్రి 1-30 గం॥

రేపు 4 ఆటలు:- ఉ॥ 11-30, 3-30, 6-30 మరియు 9-30 గం॥

మరియు భారత్ టాకీస్ - మహబూబ్‌నగర్.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతిభా చిత్రం

* దొంగలున్నారు - జాగ్రత్త *

(తెలుగు)

నటవర్గము :- * జగ్గయ్య, * జి. వరలక్ష్మి, * గిరిజ, * హేమలత, * గుమ్మడి, * చదలవాడ, * సీతారామ్, * రాజనాల, * రమణారెడ్డి, * సి. యస్. ఆర్, * బాలకృష్ణ * శివరావు.

ఒకే పర్యాయము:

కమల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు; 3-0, 6-0 మరియు 9-30 గంటలు.

మహంకాళి జాతరకు ప్రత్యేక ఆకర్షణ: ప్యారడైజ్‌లో నేడు 5 ఆటలు. ఉ॥ 10-30, 3-0, 6-0, 9-30 & రాత్రిఆట

రేపు 4 ఆటలు: ఉ॥ 10-30; 3-0, 6-0, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్.

పూర్ణా విడుదల.

(CIMA)

7 వ వారము

నేడే చూడండి

శ్రీరాజరాజేశ్వరి పిక్చర్స్ వారి

మహాత్మా పౌరాణిక చిత్రం

శ్రీకృష్ణమాయ

(నారద సంవాదం)

నాగేశ్వరరావు, రఘురామయ్య, పి. టి. సుబ్బారావు, జమున, మాలతి, సూర్యకళ, సూర్యకాంతం నటించిరి.

అజంతా - సికింద్రాబాద్

మహంకాళి సందర్భమున నేడు 4 ఆటలు: 2-30, 6-15, 9-30 మరియు అర్ధరాత్రి 1-30 గం॥

రేపు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-15, 9-30.

మరియు రామాటాకీస్ - వరంగల్.

(Trupix) ఫ్రియా రిలీజ్.

8వ వారము

పంచోలి పిక్చర్స్

* ఫరిష్తా *



తా॥ సొహరాబ్ మోడి- అశోక్‌కుమార్ - మీనాకుమారి ముబారక్ - మురాద్ - అనితాగుహ (గెస్టాగిస్టులు)

దర్శకత్వం: రవీంద్రదేవ్

సంగీతం: ఎ. పి. నయ్యర్

దిల్‌షాద్ & లిబర్టీ

హైద్రాబాద్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-0, 6-15, 9-30

బుకింగ్ కొరకు సంప్రదించండి:

మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్- 32 మొదటి మెయిన్‌రోడ్ గాంధినగర్, బెంగుళూరు.

(Cima)

నాణ్యమైన 4వ సంయుక్తవారము
వినోద ప్రొడక్షన్సు వారి

* మహాదేవి *



సాగర్ & చిత్రా
హైద్రాబాద్. సికింద్రాబాద్
మరియు
మార్కండేయ- మోహన్- భారత్
వరంగల్. నిజామాబాద్. కరీంనగర్.
మహాంకాళి జాతర సందర్భమున చిత్రా టాకీస్‌లో
నేడు: 5 ఆటలు: ఉ॥ 10-30; 2-30; 6-0, మరియు 9-30 గం॥
మరియు అర్ధరాత్రి
మరియు
రేపు 4 ఆటలు: ఉ॥ 10-30;—2-30; 6-0 మరియు 9-30 గం.
పూర్ణా రిలీజ్.
Cima

లేఖావళి

తెలుగు లిపి సంస్కరణ

అర్యా!

ప్రస్తుత లిపి విధానంవలన తెలుగు భాషను నేర్చుకొనేవారు, నేర్పేవారు గూడా ఎక్కువ కష్టపడవలసి వస్తూన్నది. గనుక ప్రాథమిక, వయోజన విద్యారంగాలలో శీఘ్రగతిలో పురోగమించటానికి వీలుపడటంలేదు. చాల శ్రమపడి నేర్చుకున్నప్పటికీ వయోజనుల జ్ఞాపకశక్తి పరిమితంగాఉంటుంది గనుక కొన్ని గుణింతపు గుర్తులనో, లేక వత్తులనో మరచిపోవటం తీరా అవి ఎక్కడయినా తటస్థపడితే ఏమిటి చెప్మా! అనే మీ మాంసలో పడటం సంభవిస్తూన్నది.

ఇతర రాష్ట్రాలలోను, విదేశాల్లోను స్థిరనివాసమేర్పరుచుకున్న ఆంధ్రులు తమ ఇండ్లలో తెలుగుమాట్లాడుకున్నా వ్రాయటం చదువటం తెలియకపోవుట వలన క్రమేపి మాతృభాషకుదూరమవుతున్నారు. ఒకవేళ నేర్చుకోడానికి కుతూహలపడినా అవకాశాలు కొన్నిచోట్ల బహుపరిమితంగాఉంటవి, మరికొన్నిచోట్ల అవకాశాలుబొత్తిగా, ఉండవు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రేతరులుపరిగణించదగిన హెచ్చుసంఖ్యలోఉన్నారు ప్రభుత్వోద్యోగాలలో ఉన్నవారూ ఇతరులు- నిత్యవ్యవహారాలకై తెలుగును నేర్చుకోవలసి ఉంది. లిపి సుగమము చేయబడినట్లయితే తక్కువ శ్రమతో నేర్చుకోడానికి ఆంధ్రేతరులకు అందుబాటులో ఉంటుంది.

ఈ పరిస్థితులలో వివిధ సత్ప్రయోజనాలకొరకై మన తెలుగులిపినిసంస్కరించుకొనే ప్రయత్నాలు ప్రోత్సహింపబడటం ఎంతయినా అవసరం.

వివిధరీతులలో సౌలభ్యాలనుపొందటానికి చైనా, కొరియావంటి దేశాలలో తాము అనుసరిస్తూన్న విధానాల్ని విడచి నూతనవిధానాల్ని అనుసరిస్తూన్నట్టు తెలుస్తూంది.

మన తెలుగులిపికి యితర భాషల లిపులకంటె విలక్షణంగా—కొమ్ములు—గుడులు—గుడిదీర్ఘాలు- యివన్నీగాక సంయుక్తాక్షరాలు రామాణంలో—ప్రతి పల్లుకు చిహ్నంగా వత్తులు- ఉన్నందున లిపి సంకీర్ణమవటం, తత్ఫలితంగా లేఖన ముద్రణ సౌకర్యాలు చాలా పరిమితంకావడంసంభవించింది. అంతేకాక అత్యంతాధునిక ముద్రణ సౌకర్యాలను విరివిగా వినియోగించుకోవటానికి విశేష శ్రమ పడవలసి వస్తూన్నది.

లిపి సంస్కరణ ప్రాధాన్యం తెలుగు టైపురైటర్ల కీబోర్డు విషయమై పరిశీలించడానికి (సుమారు నాలుగు సంవత్సరాల క్రితం) యేర్పాటుచేయబడిన కమిటీ దృష్టికి యిదివరకే తేబడింది.

ప్రస్తుత లిపి విధానంవలన ఏర్పడుతూన్న అవరోధాలు తొలగించుకొని యంత్ర సౌలభ్యాలను పొందటానికి అనువుగా లిపిని సంస్కరించకుండా టైపురైటర్లను నిర్మించడం ప్రచారం చేయడం, కొనటం హర్షింపదగిన విషయంగా కన్పించటంలేదని పై కమిటీ దృష్టికి నివేదింపబడినది.

లిపి సంస్కరణ సమస్య విజయవంతముగా పరిష్కరించిన తర్వాతనే తెలుగు టైపురైటర్ కీబోర్డు విషయమై తుది నిర్ణయాలు చేయబడటం అభిలషణీయం.

తగు విధంగా ప్రస్తుతం వాడుకలో ఉన్న లిపిని సంస్కరించేయెడల టైపురైటర్, టెలిప్రింటర్, లినోటైప్, మోనోటైప్ మున్నగు అత్యాధునిక లేఖన, ముద్రణా లేఖన సౌకర్యాలను అవలీలగా పొందగల అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

తెలుగు లిపిని వాస్తవిక దృష్టితో సమీక్షిస్తూ తెలుగు కన్నడ భాషలకు ఏక లిపికై చేయబడుతున్న కృషిని శాసనసభ దృష్టికితెస్తూ— వివిధరంగాల్లో ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందుల్ని తొలగించుకోవటానికి వీలుగా ప్రస్తుతం వాడుకలోఉన్న తెలుగు లిపిని సంస్కరించడానికిగాను ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చెయ్యాలని జూలై 1వ తేదీన అసెంబ్లీలో శ్రీ పి. రామాచార్యులుగారు తీర్మానాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగిన విషయం.

పై విధంగా తెలుగు లిపి సంస్కరణకు జరిగేకృషి తెలుగు కన్నడభాషలకు ఏకలిపిని రూపొందించుకోవటానికి ఉపకరిస్తుంది.

నిర్మాణాత్మకంగాను, బహుళ ప్రయోజనాత్మకంగాను ప్రస్తుతలిపిని సంస్కరించడానికి చేయబడే కృషికి- ఆంధ్రభాష సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజల సహకారం ఉంటుంది గనుక సముచిత నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేయగలదని విశ్వసిస్తున్నాను.

ఇట్లు
టి. ఆర్. మోహన్‌రావు,
3-5-16 రాంకోట్, హైద్రాబాద్.

గుమాస్తా గ్రేడు ఉద్యోగాలకు పరీక్ష దరఖాస్తులు పంపుకునేందుకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 5

గుమాస్తాల గ్రేడు పరీక్షకు హాజరుకాగోరే అభ్యర్థులు దరఖాస్తులు పంపుకునేందుకు గడువు జూలై 5వ తేదీనుంచి జూలై 19వ తేదీవరకూ పొడిగించబడినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను ప్రకటించింది.

విదేశాలలో ఉన్నవారుయీపరీక్షకు దరఖాస్తు పంపుకునేందుకు గడువు 1958 జూలై 19వ తేదీనుంచి ఆగస్టు 2వ తేదీవరకూ పొడిగించబడింది.

"కమ్యూనిస్టు దేశాల్లో ఎవరు ఉన్నారో ఎవరు చనిపోయారో తెలియదు"

అసెంబ్లీలో విద్యామంత్రి ప్రస్తావన

హైద్రాబాదు, జులై 5

కమ్యూనిస్టు దేశాల్లో ఎవరు బ్రతికి ఉన్నారో ఎవరు చనిపోయ్యారో తెలుసుకోడం కష్టం అని నిన్న రాష్ట్ర అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అన్నారు.

ఒక ప్రతిపక్ష సభ్యుడు 'స్టాలిన్ చనిపోయాడన్న విషయం బహుశా మంత్రిగారికి తెలియదేమో' అన్నమీద విద్యామంత్రి పై విధంగా అన్నారు. అప్పుడు అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీమతి లక్ష్మీకాంతమ్మ "స్టాలిన్‌ను స్పుత్నిక్‌లో పంపించారేమో" అన్నారు.

విశ్వవిద్యాలయాలు ఎవరికి గౌరవపట్టా ప్రదానాలు చెయ్యాలన్న అంశం నిర్ణయించవలసింది సిండికేటు అనుయూనివర్సిటీబిల్లు క్లాజును సమర్థిస్తూ విద్యామంత్రి స్టాలిన్ ప్రస్తావన తెచ్చారు. ఈ గౌరవ పట్టాను రాజకీయ నాయకులకు ఇవ్వరాదన్న నిషేధం పెట్టుకోడంలో అర్థంలేదనీ యీ మధ్యనే కృష్ణమీనన్, చింతామణి దేశముఖ్, బి. రామకృష్ణరావువంటి వారికికూడా గౌరవపట్టాలు సమర్పింపబడ్డాయనీ అలాగే స్టాలిన్‌కు కూడా డాక్టరేట్ యివ్వదలుచుకుంటే సిండికేట్ నిర్ణయాన్ని ఎందుకు వ్యతిరేకించాలి అని విద్యామంత్రి అన్నారు.

విశ్వవిద్యాలయాల బిల్లు పై నే విద్యామంత్రికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యకు మధ్య కొంత మాటా-మాటా జరిగింది. ఈ విశ్వవిద్యాలయాల బిల్లుకూడా కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఇచ్చిన తిరువాన్కూర్ యూనివర్సిటీ చట్టం వంటిదేనని విద్యామంత్రి అన్నారు.

అప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య కేరళ ప్రభుత్వం చేసిన ప్రతి విషయానికి కమ్యూనిస్టుపార్టీ బాధ్యతవహించదనీ అదీకాక ఆ చట్టం కేరళ పరిస్థితులకు సరిపోతే ఇక్కడి పరిస్థితులకు సరిపడాలని ఎక్కడఉందనీ ప్రశ్నించారు.

అయితే కేరళ కమ్యూనిస్టుపార్టికి ఆంధ్ర కమ్యూనిస్టుపార్టికి తేడా ఉందంటే నేను చెప్పేదేమీ లేదనివిద్యామంత్రి అన్నారు. అందుకు శ్రీసుందరయ్య జవాబిస్తూ వివిధ రాష్ట్రాల్లో రకరకాల విధానాలుండవచ్చు కాంగ్రెసుపార్టీలో మాత్రం భేదాలు లేవా ఒకే రాష్ట్రంలోని కాంగ్రెసువాదుల్లో అభిప్రాయభేదాలుంటున్నాయికదా, ఇది కాదంటారా అన్నారు.

ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. ఎస్. రెడ్డి నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమంలేపి అసెంబ్లీముందు ప్రదర్శనలు చేసినప్పుడు మంత్రులు దిడ్డిదారిని తప్పించుకు పోయారని ఆక్షేపించారు. దానికి విద్యామంత్రి జవాబిస్తూవిద్యార్థులకు భయపడి మంత్రులు పారిపోతే దనీ మంత్రులు ఎదురుపడితే పరిస్థితి మరింతవిషమించి అవాంఛనీయసంఘటనలకు దారితీయవచ్చు గనుక అంతవరకూ రానివ్వరాదనే అలా చేశారనీ ఎంతక్లిష్ట పరిస్థితి కానీగాక శాంతులు జరిపించరాదనీ సంజీవరెడ్డి మంత్రివర్గం నిర్ణయించుకొని ఆ నిర్ణయం ప్రకారం వ్యవహరిస్తున్నదనీ వివరించారు. (యు-పి-ఐ)

ముఖ్యమంత్రి, జె. వి. లకు మంచిర్యాలలో స్వాగతం

మంచిర్యాల, జులై 5

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, నీటిపారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిర్పూరు కాగజ్‌నగర్ కార్మిక మహాసభకు హాజరై జూన్ 29వ తేదీన తిరిగి ప్యాసింజరులో వెళ్లుతుండగా మంచిర్యాల ఎ. సి. సి. ఐ. ఎన్. టి. యు. సి. కార్మికులు రైతులు దాదాపు 800మంది ఊరేగింపుతో మంచిర్యాల స్టేషన్‌కువచ్చి ఇరువురికి ఘనస్వాగతమిచ్చి పూలమాలలతో అలంకరించి జై జై ధ్వనులు కావించిరి.

శ్రీ బ్రహ్మయ్య ప్రమాణస్వీకారం

హైద్రాబాద్, జులై 5

జులై 7వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఎగువ సభ వైస్ చైర్‌మెన్ డిప్యూటీ చైర్‌మెన్‌ల ఎన్నికల జరిపించుటకు శాశ్వాలిక సభాధ్యక్షునిగా నామినేటు చేయబడిన జి. బ్రహ్మయ్య (కాంగ్రెస్) కు నేడు రాజభవన్‌లో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి ఇతర మంత్రులు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయినారు.

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీసు

కాజీపేటలోని మూడవ తరగతి వెయిటింగ్ హాలును విస్తరించుటకు 17-7-58 వ తేదీ పగలు ఒంటి గంట వరకు నిర్ణీత ఫారములపై టెండర్లు స్వీకరింపబడుతవి. నిర్మింప బడవలసిన కాంట్రాక్టు భాగానికి అయ్యే ఖర్చు దాదాపు రు. 54 వేలు. ఇందుకుగాను చెల్లింపవలసిన ఎర్నెస్టు మనీ రు. 2700/-

18-7-1958 వ తేదీ పగలు ఒంటి గంటలోగా సికింద్రాబాద్ లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగు బ్రాంచి) నుండి రు. 2 చెల్లించి టెండర్ ఫారమును మరియు అవసర వివరాలను తెలుసుకొనవచ్చును.

కంచె హర్రాజ్

10 జూలై 1958 గురువారం మధ్యాహ్నం 8 గంటలకు కమలాయ్‌గుట్ట కంచెవేలం వేయబడును.
135 యకరముల అత్యుత్తమ కంచె.
హైదరాబాదు నెం 2,
సైదాబాగ్, బాఖర్‌బాగ్‌లో
వేలం జరుగును.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్
డ్రైనేజి డివిజన్
టెండర్ నోటీసు

లక్డీకాపుల్ వద్దగల హెచ్. ఎమ్. సి డ్రైనేజి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ దిగువ పేర్కొన్న పని పరభరాకై సీల్డు టెండర్లు 10-7-1958వ తేదీ పగలు 2 గంటల వరకు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

1958—59 సంవత్సరము కొరకై 1. రాతిసామగ్రి 2. ఇసుము సామాను.

టెండర్లు అదేరోజు పగలు మూడు గంటలకు ఆతని ఆఫీసులో విప్పబడగలవు.

ఈ దిగువనుతకము గల వారిఆఫీసులో కార్యాలయము పనిచేయుదినములందు టెండరు వివరముల పొందవచ్చును.

ఇట్లు
ఎమ్. ఉస్మాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డ్రైనేజి డివిజన్ హెచ్. ఎమ్ సి.

తక్కువ రాబడి వర్గాల గృహనిర్మాణ పథకం కేటాయింపు సలహాసంఘం కార్యదర్శికార్యాలయం
నగరాభివృద్ధిబోర్డు, బషీర్ బాగ్ హయిద్రాబాద్, ద.

ప్రకటన

21-6-1956 తేదీ 137 వ. అసాధారణ గెజెట్‌లో ప్రకటింపబడిన 1956 తక్కువ రాబడి వర్గాల గృహనిర్మాణ పథకాలక్రింద నిర్మించబడిన గృహాల అద్దె-కొనుగోలుపద్ధతి కేటాయింపును నిబంధించే నిబంధనావళి 5 వ. నిబంధనని పురస్కరించుకుని 8 వ కాలంలోని దిగువయిళ్లుపై నిబంధనావళి నిర్దేశించే షరతులపై అద్దె-కొనుగోలు పద్ధతిపై కేటాయించబడగలవు. అవి ప్రభుత్వోద్యోగులకి కేటాయించిన 25 రం/ం యిళ్లు అయివున్నవి. వాటిలో ప్రస్తుతం శాశ్వాలికంగా కాపురాలున్నాయి.

నిర్ణీత ఫారాలలో వచ్చిన దరఖాస్తులు 6-7-58 నుంచి 6-8-58 వరకూ ప్రభుత్వోద్యోగులనుంచిమాత్రమే తీసుకొనబడతాయి. దరఖాస్తుఫారాల్ని ఒక్కొక్కదానికి 1 రూ. చొప్పున చెల్లించి యీ కార్యాలయంలో పొందవచ్చును, దానిపై 2 అణాల కోర్టు ఫీ స్టాంపు అంటించాలి.

ఎ-తరగతి-4 గదుల యిళ్లు

వసతి:— 2 గదులు 9 అ. × 12 అ; 2 గదులు-10 అ. × 14 అ; వంటిల్లు-9 అ. × 9 అ; 2 వరండాలు— 8 అ. వెడల్పు; 400 చ. గజాల స్థలంలో బాత్‌రూం డబ్లు.సి.

ప్రదేశం	కేటాయింపుకి అందుబాటులో వున్న యిళ్ళ సంఖ్య	ప్రభుత్వోద్యోగులకి ధర కేటాయించిన 25రం/ంని చూపించే ఇళ్ల సంఖ్య	దరఖాస్తుతో పంపవలసిన బయానా సొమ్ముడిపాజిట్టు	కేటాయించిన పిదప యివ్వవలసిన 20రం/ం డిపాజిట్టు	30 సంవత్సరాల పాటు నెల నెల చెల్లించవలసిన సొమ్ము
1	2	3	4	5	6	7
మల్లేపల్లి	1	.....	రు.11,749	250	2,949	61
పంజగుట్ట	4	1	,, 12,810	,,	2,562	66
	5	1				

బి- తరగతి - 3 గదుల యిళ్ళు

వసతి:-1 గది — 9 అ. × 15 అ., 1 గది 10 అ. × 14 అ., 1 గది 12 అ. × 9 అ. వంటిల్లు 10 అ. × 7 అ., 2 వరండాలు 8 అ. వెడల్పు. 266.66 చ. గజాల స్థలంలో బాత్‌రూం, డబ్ల్యు. సి.

1	2	3	4	5	6	7
మల్లేపల్లి	15	4	రూ. 8,540	175	1,708	46
,,	47	12	రూ. 10,675	,,	2,135	55
పంజగుట్ట	19	3	రూ. 9,608	,,	1,922	50
ఆర్.డి.టి. గ్యారేజి సమీపంలో	1	...	10,675	,,	2,135	55
సికింద్రాబాద్	34	8	8 540	,,	1,708	46
పురానాహవేలి	6	2	10,675	,,	2,135	55

సి- తరగతి - 2 గదుల యిళ్ళు

వసతి:-గది 12 అ. 9 అ. 1 గది 9 అ. 12 అ. 2 వరండాలు 7 అ వెడల్పు వంటిల్లు 8అ. 8అ., 166చ. గజాల స్థలంలో బాత్‌రూం, డబ్ల్యు. సి.

మల్లేపల్లి	171	44	రూ. 5,338	125	రూ. 1,068	28
బైరతాబాదు	1	,,	5,338	,,	1,068	28
ధూళిపేట	21	5	5,872	,,	1,175	31
బారాగళ్ళి	24	6	6,939	,,	1,388	36
ఎరన్నగుట్ట	1	,,	5,872	,,	1,175	31
కోట్లఅప్పర్జా	8	2	6,405	,,	1,281	33
బజారినూరుల్ పుర్మా	2	,,	6,405	,,	1,281	33
సికింద్రాబాదు	103	26	5,338	,,	1,068	28
	331	88				

కేటాయింపు సలహా సంఘము, తక్కువ రాబడి వర్గాల గృహనిర్మాణ పథకం

కేటాయించబడే వారికి కేటాయించబడిన శాశ్వాలిక గృహాలు ప్రస్తుతం వాటిలో వున్నవారు వాటిని ఖాళీ చేసిన తరువాతే స్వాధీనం చేయబడతాయి.

(సం.) (మహమ్మద్ అబ్దుల్ రషీదు), కార్యదర్శి

నేడే చూడండి

దీపక్ & రాజేశ్వర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 2-15, 5-45, 9-30 గం॥ నేడు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-0, 9-30 గం॥
మహాంకాళి జాతరకు ప్రత్యేక ఆటలు:
నేడు 5 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-0 మరియు 9-30 గం॥ మరియు అర్ధరాత్రి ఆట.
రేపు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-0 మరియు 9-30 గం॥
త్వరలో: రామా టాకీస్ - వరంగల్.
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్,
Cima)

త్వరలో విడుదల
మిమ్ముల ఆనందపరచుటకు
మరియొక మహత్తర చిత్రము
వెండితెర నలంకరించుచున్నది.



ఎమ్. ఏ. వి. పిక్చర్స్
ముందడుగు
[తెలుగు]
-తారాగణం:-
* జగ్గయ్య * జానకి * ఆర్. నాగేశ్వర్రావు.
మీ అభిమాన థియేటరులలో
డిస్ట్రిబ్యూటర్స్:
మెసర్స్ రాజశ్రీ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్
(CIMA)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad(A.P)